## నేడు చలో కలెక్టరేట్

**కంది, నవంబరు 25, ప్రభాతవార్త:** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయ, సిబ్బంది సమస్యల పరిష్కారానికి టిటిటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలో కలెక్టరేట్ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో తరలిరావాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యం సోమశేఖర్ ఒక ప్రకటనలో వినతి చేశారు. టిపిటిఎఫ్ నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా రెండవ దశ అయిన కలెక్టర్‌రేట్ ముట్టడి కార్యక్రమాన్ని ఈ నెల 26వ తారీఖున నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల కెజిబివి ఉద్యోఉగల కాంట్రాక్టు విధానం రద్దు, సర్వీసు నిబంధనలు రూపొందించడం, ఉద్యగ భద్రత కల్పించడం, రాత్రిలో విధులు నిర్వహించేందుకు మ్యాట్రిన్ పోస్టును మంజూరు చేయడం, అందరి ఉద్యోగుల్లా అన్ని రకాల సెలవులు వర్తింప చేయడం, ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి పాఠశాలకు నేరుగా బియ్యం అందించడం, పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థులకు పుస్తకాలు, ట్రంకు పెట్టెలు, దుప్పట్లు, రగ్గులు, జంకానాలు అందించడం లాంటివి చేయాలని డిమాండ్ చేశారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## అప్పుల బాధ భరించలేక యువకుడు బలవన్మరణం

**అక్కన్నపేట, నవంబరు 25, ప్రభాతవార్త**

అక్కన్నపేట మండలం గుడాటిపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని తెనుగుపల్లి గ్రామానికి చెందిన మెడవేని చిరంజీవి (31)క్రిమి సంహారకమందు సేవించి బలవన్మారణానికి పాల్పడిన సంఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు మెడవేని చిరంజీవి కుటుంబంతో ప్రస్తుతం నివాసముంటున్నాడు. గురువారం ఉదయం పొలం వద్దకు వెళ్ళి వస్తానని చెపిప వెళ్ళాడని తిరగి రాకపోవండతో చిరంజీవి భావ కుమారుడు బావి వద్ద చూసి చిరంజీవి భార్య లావణ్యకు ఫోన్ ద్వార విషయం తెలుడంతో లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అక్కన్నపేట ఎస్ తాండ్ర వివేక్ వివరించారు. ఈ విషయంపై ఎస్ వివేక్ మాట్లాడుతూ చిరంజీవికి దాదాపు నాలుగు లక్షల రూపాయల మేరకు అప్పు అయిందని తెలిసిందని ఇదే కారణంగా ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని భావిస్తూ ప్రాథమికంగా భావిస్తున్నట్లు చెప్పారు.



ఆందోళన చేస్తున్న రైతులను సముదాయిస్తున్న పోలీసులు

### ప్రజాభిప్రాయ సేకరణ సభా వేదికలో

## రైతుల ఆందోళన

**-నర్సాపూర్-తూప్రాన్ ప్రధాన రహదారిపై ధర్నా**

**-పోలీసుల రంగ ప్రవేశం**

**శివ్వంపేట, నవంబర్25 ప్రభాతవార్త:** రీజనల్ రింగ్ రోడ్డు విస్తరణలో భాగంగా శివ్వంపేట మండలంలోని వివిధ గ్రామాల మీదుగా ఆర్ఆర్ఆర్ వేసేందుకు నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఆయా గ్రామాల రైతులతో ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని రెవెన్యూ శాఖ యోచించింది. ఈ నేపథ్యంలో ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం మండల పరిధిలోని దొంతి శివారులో గల జీవన్ దివ్యా ఫంక్షన్ హాల్‌లో ప్రజాభిప్రాయ వేదికను శుక్రవారం రెవెన్యూ శాఖ నిర్వహించడం జరిగింది. ఈ ముఖ్య సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ రమేష్‌తో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు కూడా హాజరయ్యారు. కాగా స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్‌చారి అధ్యక్షతన ప్రారంభమైన ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని లింగోజిగూడ, కొత్తపేట, రత్నాపూర్, పాంబండ, ఉసిరికపల్లి, పోతులబోగుడ, కొంతాన్‌పల్లి గ్రామాలకు చెందిన రైతులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. ఆర్ఆర్ఆర్ వేయడం వల్ల తమ భూములు నష్టపోతామంటూ వందలాది మంది రైతులు నర్సాపూర్-తూప్రాన్ ప్రధాన రహదారిపై ఆందోళనకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. విషయం తమ దృష్టికి రావడంతో తూప్రాన్ డీఎస్పి యాదగిరిరెడ్డి, సీఐ శ్రీధర్, ఎస్ఐ రవికాంత్‌రావుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోలీస్ బలగాలు ప్రజావేదిక చుట్టు ప్రాంతాల్లో మోహరించాయి. రైతులకు మద్దతుగా టీపీసీసీ అధికార ప్రతినిధి రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్ ఆందోళనలో పాల్గొనగా, పోలీసులు ఆయనను అరెస్టు చేసి స్వంత పూచీకత్తుపై విడుదల చేశారు. రీజనల్ రింగ్ రోడ్డు వల్ల తమ కుటుంబాలు రోడ్డున పడతాయని రైతులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. కొంత మంది రైతులు వేదిక వద్దకు వెళ్లి తమ భూములు లాక్కున్న విధంగా మరో చోట భూములు ఇప్పించాలని డిమాండ్ చేశారు. చాలా గ్రామాల రైతులు సమావేశాన్ని బహిష్కరించి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ప్రజాభిప్రాయ సేకరణ వేదికలో పాల్గొన్న రైతుల నుండి రెవెన్యూ శాఖ అధికారులు వారి అభిప్రాయాలను సేకరించడం జరిగింది.

## డబుల్ బెడ్ రూం ఇళ్లను వెంటనే పూర్తి చేయాలి : అదనపు కలెక్టర్



డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్

**నర్సాపూర్, నవంబర్ 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మాకంగా నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పనులను వేగవంతం చేసి మూడు నెలల్లో పూర్తి చేయాలని మెదక్ జిల్లా ఆదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులకు సూచించారు. శుక్రవారం నాడు నర్సాపూర్ పట్టణంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణ పనులను ఆమె స్వయంగా సందర్శించి పరిశీలించారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణ పనులు చివరి దశకు చేరాయని మార్కెట్ యార్డు ప్రక్కన నిర్మిస్తున్న మరో 250 ఇళ్ల న ఇర్మాణ పనులు స్లాబ్ దశలో పనులు నిలిచిపోయాయని అధికారులు అదనపు కలెక్టర్‌కు వివరించారు. దీంతో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పనులు మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆమె పంచాయతీరాజ్ అధికారులకు సూచించారు. ఇప్పటివరకు కేవలం 250 ఇండ్ల నిర్మాణం పనులు చివరి దశకు చేరారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు పిఆర్ ఈఈ సత్యనారాయణ రెడ్డి, డిఈ రాధిక, ఎఈ భాస్కర్ తదితరలు పాల్గొన్నారు.

## హత్య కేసును ఛేదించిన దుబ్బాక పోలీసులు

**దుబ్బాక, నవంబర్ 25, ప్రభాత వార్త :** దుబ్బాక మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో బుధవారం పేకాట ఘర్షణలో స్నేహితున్ని హతమార్చిన హత్య కేసుని దుబ్బాక పోలీసులు 24 గంటలలో ఛేదించిన నందుకు పలువురిచే మరో సారి శభాష్ అనిపించుకున్నారు. శుక్రవారం దుబ్బాక పట్టణంలో సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో హత్య కేసు వివరాలను సిఐ మున్నూరు కృష్ణ వెల్లడించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు దుబ్బాక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన నిందితులు రామచంద్రం అలియాస్ స్వామి, గడ్డం శ్రీనివాసులను అదుపులోకి తీసుకుని విచారించగా బుధవారం సాయంత్రం అందజా 6:30 నిమిషాలకు ఇద్దరు నిందితులు, నాగరాజులు తిమ్మాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న క్రమంలో నిందితుడు రామచంద్రం అలియాస్ స్వామి పేకాటలో డబ్బులు నష్టపోయాడు. డబ్బులు దొబ్బుకుంటున్న నాగరాజుపై కోసం పెంచుకుని కట్టెతో మృతుని తలపై విచక్షణ రహితంగా కొట్టగా నాగరాజు అక్కడిక్కడే మృతి చెందాడు. నిందితులైన రామచంద్రం అలియాస్ స్వామి, గడ్డం శ్రీనివాస్‌లు హత్యకు వినియోగించిన కర్రను రోడ్డు పక్కనే దాచిపెట్టి, పక్కనే ఉన్న వైన్స్‌కి వెళ్లి మద్య సేవించారు. మద్యం సేవించాక మృత దేహాన్ని, హత్యకు వాడిని కర్రను తగలబెట్టడానికి గ్రామంలోని కిరణ షాప్‌కి వెళ్లి పెట్రోల్ తీసుకుని వెళ్తుండగా గ్రామస్తులను చూసిన రామచంద్రం అలియాస్ స్వామి అక్కడి నుండి పారిపోయాడు. మరో నిందితుడైన శ్రీనివాస్ మృతదేహన్ని గ్రామస్తులకు చూపించి పారిపోయాడు. ఇద్దరు నిందితులు ఒకే చోటు కలుసుకుని రక్తపు మరకలు ఉన్న బట్టలను గ్రామ శివారులోని పొదల్లో దాచిపెట్టి పోలీసుల నుండి తప్పించుకుంటు తిరుగుతూ శుక్రవారం పోలీసులకు చిక్కరని తెలిపారు. పోలీసులు నిందితుల నుండి హత్య చెయడానికి వినియోగించిన కర్రను, రక్తపు మరకలు గల బట్టలను స్వాధీనం చేసుకుని డిమాండ్‌కి తరలించారు. ఇట్టి కేసులో నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన దుబ్బాక ఎస్ఐ మహేందర్, క్రైం పార్టీ టీం కానిస్టేబుల్ రామ్‌జీ, సాయికృష్ణ, రాజిరెడ్డిలను సిఐ కృష్ణ ప్రత్యేకంగా అభినందించారు.



నిందితులను ప్రవేశపెట్టి వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

### స్వామి వారి బ్రహ్మోత్సవాలను

# బ్రహ్మాండంగా నిర్వహిద్దాం

## జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

**కొమురవెల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త :** కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలు, కళ్యాణోత్సవాన్ని వైభంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సిఎం కెసిఆర్ ప్రత్యేక శ్రద్ధతో మల్లన్న క్షేత్రం అభివృద్ధి చెందుతుందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. అలయంలో శుక్రవారం అలయ చైర్మన్ గీస బిక్షపతి అధ్యక్షతన, అలయ ఈవో బాలాజీ అధ్వర్యంలో డిసెంబర్ 18వ తేదీన నిర్వహించే స్వామి వారి కళ్యాణం, బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జరిగిన సమీక్షా సమావేశానికి ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. డిసెంబర్ 18న కళ్యాణం, 20 మార్చి 2023 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో సమీక్షా నిర్వహించడం జరిగిందన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో భక్తులకు కావాల్సిన వసతులు, ఏర్పాట్లు చేయాలన్నారు. స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. అర్టీసి అధికారులు భక్తుల సౌకర్యర్థం ప్రత్యేక బస్సులు నడుపాలన్నారు. సోమ, మంగళవారాల్లో కొమురవెల్లి నుంచి కొండపోచమ్మ అలయానికి బస్సులు నడిపించాలని అర్టీసి అధికారులకు సూచించారు. భక్తులకు వైద్య సేవల కోసం వైద్య శిబిరాలు, మందలు అందుబాటులో ఉంచాలన్నారు. భక్తులకు తాగునీటికి ఇబ్బంది రాకుండా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. దాసారం గుట్టను కొనుగోలు చేస అలయ భవిష్యత్తు అవసరాలకు వినియోగించుకోవాలని నిర్ణయించారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అందుబా టులో



సమావేశంలో మాట్లాడుతున్న జనగామ ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి

ఉంటూ భక్తులకు సేవలు అందించాలన్నారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలను బ్రహ్మండంగా నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సంకల్పం ఉంటే ఏదైన సాధ్యమేనని తెలిపారు. 60 యేండ్లలో కానీ అభివృద్ధి టిఅర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జరగుతుందన్నారు. సిఎం కెసిఆర్ స్వామి వారి క్షేత్రానికి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు అభివృద్ధి జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో మలన్న అలయాన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా స్వామి వారి కళ్యాణం, బ్రహ్మోత్సవాల బ్రోచర్, వాల్ పోస్టర్, స్వామి వారి కళ్యాణ మహోత్సవ అహ్వాన పత్రికలను ఎమ్మెల్యే అధికారులతో కలిసి అవిష్కరించారు. సమావేశంలో వివిధశాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు మహేందర్, డాక్టర్ కాశీనాథ్, తలారి కీర్తనకిషన్, సిద్దప్ప, సార్ల లతకిష్టయ్య, సతీష్, శ్రీనివాస్, చంద్రమోహన్, మహేంద్రకుమార్, అనిల్‌కుమార్, వైర్యాగం అంజయ్య పాల్గొన్నారు.

# భ్రూణ హత్యలు మహా పాపం

### -వాటిని నివారించి ఆడపిల్లలను రక్షిద్దాం : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విజయ నిర్మల

**మెదక్ అర్బన్, నవంబర్25 ప్రభాతవార్త:** భ్రూణ హత్యలు మహా పాపమని, వాటిని నివారించి ఆడపిల్లలను రక్షిద్దామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విజయ నిర్మల అన్నారు. గర్భస్థ పూర్వ, నర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం-1996 కఠినంగా అమలు చేయడంపై శుక్రవారం తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సలహా సంఘ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో 1000 మంది పురుషులకు 946 మంది మహిళలు ఉన్నారని, ఈ నిష్పత్తిని రూపుమాపుటకు అందరం కలిసికట్టుగా కృషి చేయాలని అన్నారు. సమాజంలో ఆడ, మగ అందరూ సమానమేనని ఈ చట్టం చెబుతుందని, చట్టం ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ప్రజల్లో అవగాహన కలిగించాలని అన్నారు. జిల్లాలో 36 స్కానింగ్ కేంద్రాలు ఉన్నాయని, మరో రెండు కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తులు వచ్చాయని, అందరు కూడా ఈ లింగ నిర్ధారణ చట్టంకు లోబడి స్కానింగ్ చేయవలసి ఉంటుందన్నారు. గైనకాలజిస్ట్ లేదా రేడియాలజిస్ట్ మాత్రమే స్కానింగ్ చేయాలని అన్నారు. తల్లి ఆరోగ్యం విషమించినా లేదా గర్భంలోని బిడ్డకు ప్రాణాపాయ స్థితి ఉన్నా 24 వారాల వరకు స్కానింగ్ చేసి గర్భస్రావం చేయవచ్చని అన్నారు. విషమ పరిస్థితుల్లో స్కానింగ్ చేసేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లో ఆడ, మగ బిడ్డ అని తెలుపరాదన్నారు. అప్రమత్తంగా ఉంటూ ప్రైవేట్ స్కానింగ్ కేంద్రాలలో నిఘా పెట్టాలని, లింగ నిర్ధారణ పరీక్షలకు ప్రోత్సహించిన, పరీక్షలు చేసిన వారిపై చట్టం ప్రకారం మొదటి సారి 3 సంవత్సరాల కారాగారం, 50 వేల జరిమానా, రెండవ సారి నేరానికి 5 సంవత్సరాల జైలు, లక్ష రూపాయల జరిమానా ఉంటుందని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు లింగ నిర్ధారణ పరీఓల పట్ట ప్రజల్లో అవగాహన కలిగించాలని అన్నారు. ఇటువంటి సంఘట నలు జరిగితే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు గైనకాలజిస్ట్ శివదయాల్, చిన్న పిల్లల వైద్యులు చంద్రశేఖర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ షేక్ ఫజల్ అహ్మద్, డీపీఆర్‌వో శాంతి కుమార్, మాయ వెంకటేష్, మాస్ మీడియా అధికారి రమ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విజయ నిర్మల



డబుల్ బెడ్‌రూం ఇండ్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

## సంక్రాంతి లోపు లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు

**-అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్**

**వెల్దుర్తి, నవంబర్25 ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్‌తో పాటు మండలంలోని వెల్దుర్తి, ఉప్పులింగాపూర్ గ్రామాల్లోని డబుల్ బెడ్‌రూం ఇండ్లను శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూం ఇండ్లల్లో పూర్తి కాని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఉప్పులింగాపూర్ గ్రామంలో ఉన్న 49 డబుల్ బెడ్‌రూం ఇండ్లను త్వరగా పూర్తి చేసి సంక్రాంత్రి లోపు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లల్లో అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఈఈ సత్యనారాయణరెడ్డి, డీఈ రాధిక, ఏఈ శ్రీనివాస్, స్థానిక తహశీల్దార్ సురేష్ కుమార్, ఆర్ఐ సందీప్, మాజీ జెడ్పీటీసీ ఆంజనేయులు, గ్రామ పంచాయితీ ఈవో బలరాంరెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## తంగళ్లపల్లి చెక్ డ్యామ్‌కు నిధులు మంజూరు : ఎమ్మెల్యే

**కోహెడ, నవంబర్ 25, ప్రభాతవార్త :** కోహెడ మండలం త ంగళ్లపల్లి వద్ద పెద్దవాగుపై చెక్ డ్యామ్ కాజ్ వే నిర్మాణానికి గతంలో రూ8 కోట్ల 75 లక్షలు మంజూరు కాగా ప్రస్తుతం రూ. 7 కోట్ల 63 లక్షలు మొత్తం రూ.16 కోట్ల 38 లక్షలు మంజూరు వచ్చినట్లు హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడిత సతీష్‌కుమార్ శుక్రవారం తెలిపారు. ఈ కాజ్ వే నిర్మాణం ద్వారా సింగరాయ ప్రాజెక్టుకు, సమ్మక్క సారక్క జాతర సమయంలో రహదారికి ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. గ్రామస్తులకు, రైతులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. భవిష్యత్‌లో నీటిపారుదలకు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు చేసిన సిఎం కెసిఅర్, మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## డబుల్ బెడ్‌రూం ఇండ్లను పంపిణికీ సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలోని దుబ్బాక, హుస్నాబాద్, జనగాం నియోజకవర్గ పరిధిలోని డబుల్ బెడ్ రూం ఇండ్లను త్వరగా పూర్తి చేసి పంపిణికీ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం తహశీల్దార్లు, పంచాయతీరాజ్, అర్అండ్‌బి ఈఈలు, ఏఈలతో నిర్వహించి సమీక్షా సమావేశంలో అయన మాట్లాడారు. రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సూచలన ప్రకారం జిల్లాలో డబుల్ బెడ్ ఇండ్లను వచ్చే సంక్రాంతిలోపు అందించేలా పక్కా ప్రణాళికతో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలన్నారు. ప్రభుత్వ జీవోలో పొందుపర్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హుల జాబితాలను సిద్ధం చేయాలన్నారు. పూర్తి స్థాయిలో విచారణ చేసిన తర్వాత లబ్దిదారుల ఎంపిక లిస్టును కలెక్టరేట్‌కి పంపా లన్నారు. ఎంపిక చేసిన లిస్టు పూర్తి బాధ్యత తహశీల్దార్లదేనని అత్యంత పా రదర్శకతతో ప్రజాప్రతినిధులు, సర్పంచ్, ఎంపిపి, ఎమ్మెల్యేలందరీ సలహాలు సూచనలు తీసుకోవాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. డిసెంబర్ 30 వరకు అన్ని నిర్మాణ పనులు పూర్తి చేసి లబ్దిదారుల లిస్టు తయారు చేసి పంపిణికీ సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో అర్డీఓ అనంతరెడ్డి, డబుల్ బెడ్ రూం ఇండ్ల నోడల్ అధికారి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్, అర్అండ్‌బి డీఈ వెంకటేష్, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.




సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

## ప్రభుత్వ భూములపై అధికారుల నజర్

**- చర్చనీయాంశంగా మారిన అసైన్డ్ భూమి కొనుగోలు**

**-ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోర్డును తొలగించిన గుర్తు తెలియని వ్యక్తులు**

**గజ్వేల్, నవంబరు 25 (ప్రభాతవార్త):** గత వారం రోజులుగా గజ్వేల్ పట్టణంలో అసైన్డ్ భూమి కొనుగోలు వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సంగాపూర్ రహదారి పక్కనే ఉన్న 66 సర్వే నెంబర్‌లో అసైన్డ్ భూమి ఉండగా దాని పక్కనే సంగాపూర్ గ్రామానికి చెందిన రజియాసుల్తాన్ పేరుమీద పట్టా భూమి మూడున్నర ఎకరాల భూమి ఉన్నది. రహదారి పక్కనే ఉన్న అసైన్డ్ భూమికి ఆనుకొని ఉండడంతో పట్టాదారులు రిజిస్ట్రేషన్ చేసుకునే సమయంలో రహదారిగా చూపించడంతో ప్రభుత్వ భూమి సైతం రిజిస్ట్రేషన్ అయ్యింది. ఇట్టి వ్యవహారంపై గత వారం రోజుల నుండి గజ్వేల్ పట్టణంలో సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతుంది. సంగాపూర్ రోడ్డులో రియల్ ఎస్టేట్ భారీగా పెరగడంతో ఇలాంటి వ్యవహారాలు జరుగుతున్నాయి. అసైన్డ్ భూమి అమ్మకాల వ్యవహారంపై అధికారులు సీరియస్‌గా స్పందించారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా భూములపై నిఘా ఏర్పాటుచేసి బోర్డులను పెడుతున్నారు. గురువారం సర్వే నెం.68 అసైన్డ్ భూమిలో అధికారులు బోర్డును ఏర్పాటు చేస్తే గుర్తుతెలియని వ్యక్తులు బోర్డును తొలగించారు. శుక్రవారం గజ్వేల్ తహసీల్దార్ బాల్‌రాజు విషయం తెలుసుకొని అక్కడ మరో ప్రభుత్వ బోర్డును ఏర్పాటు చేశారు.



అసైన్డ్ భూమిని పరిశీలిస్తున్న తహసీల్దార్ బాల్‌రాజు

### ప్రభుత్వ భూమి కబ్జాకు గురికాలేదు

**తహసీల్దార్ బాల్‌రాజు**

గజ్వేల్ పట్టణంలో ప్రభుత్వ అసైన్డ్ భూమిని అమ్ముకున్నారని ప్రచారం అవాస్తవమన్నారు. సర్వే నెం.68 అసైన్డ్ భూమి అని, పక్కనే ఉన్న 44 సర్వే నెంబర్ పట్టా భూమి అని ఆ భూమిని పట్టాదారులు అమ్ముకున్నారని, సర్వే నెం.68 గుర్తించి ప్రభుత్వ బోర్డును ఏర్పాటు చేశామని, కొందరు గుర్తుతెలియని వ్యక్తులు బోర్డును తీసివేశారని, తీసివేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ భూముల జోలికి వస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. తప్పుడు ప్రచారాలు చేయకుండా ఉండాలని, అసైన్డ్ భూమి అన్యాక్రాంతం కాలేదన్నారు. ఆయన వెంట ఆర్ ఐ కృష్ణ, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### మా పట్టా భూమినే అమ్ముకున్నాం

సంగాపూర్ గ్రామానికి చెందిన రజియాసుల్తాన్ పేరుమీద ఉన్న మూడున్నర ఎకరాల పట్టా భూమిలో 20 గుంటల భూమిని మా అవసరం నిమిత్తం అమ్ముకున్నామని, ప్రభుత్వ భూమిని అమ్మలేదని రజియాసుల్తాన్ కుటుంబసభ్యులు హిదాహిత్‌అలీ, ఫకీర్‌అహ్మద్, వలియొద్దీన్, అమీనాబీలు స్థానిక విలేకరుల ముందు తెలిపారు. సర్వే నెం.68లో అసైన్డ్ భూమి ఉన్నదని, మాది సర్వే నెం.44 అని, గతంలో అధికారులు సైతం సర్వే చేయించి అద్దులు చూపించారని, అదేమాదిరిగా మా పట్టా భూమిని అమ్ముకున్నట్లు తెలిపారు. ఎవరో కొందరు గిట్టని వారు ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు సర్వే చేయించుకోవాలన్నారు.




అసైన్డ్ భూమిలో ప్రభుత్వ బోర్డు పాతుతున్న రెవెన్యూ సిబ్బంది


వనదుర్గమ్మ సన్నిదిలో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

## వనదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్సీ

**పాపన్నపేట, నవంబరు 25, ప్రభాతవార్త:** మండలంలోని ఏడు పాయల్లో కొలువున్న వనదుర్గా భవాని మాతను శుక్రవారం ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్సీని ఆలయ ఇఒ ఆలయ మర్యాదలతో పూర్ణ కుంబంతో ఘన స్వాగతం పలుకగా ప్రధాన ఆలయంలో ఎమ్మెల్సీ సతీ సమేతంగా అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులను ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ఇఒ సార శ్రీనివాస్ ఎమ్మెల్సీని పూలమాల, శాలువాతో సత్కరించారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి కళ్యాణం


చందంపేటలో పెద్దమ్మతల్లి కళ్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు

**మెదక్, నవంబర్ 25,ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం చందంపేట గ్రామంలోని పెద్దమ్మతల్లి దేవాలయంలో నాలుగు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలలో భాగంగా శుక్రవారం 108 కలశాలతో అభిషేకం, అమ్మవారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. రుద్రారం, చిన్నశంకరంపేట, కామారం, సూరారం గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులను చెల్లించుకున్నారు.

## కళాన్‌శెట్టిపల్లిలో పోడు భూముల గ్రామసభ


పోడు భూముల గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దుర్తి, నవంబర్ 25 ప్రభాతవార్త:** మండలపరిధిలోని కుకునూర్, శెట్టిపల్లికళాన్, మహమ్మద్‌నగర్ తండా, అందుగులపల్లి, దామరాంచ గ్రామాలలో శుక్రవారం అటవీశాఖ, రెవెన్యూ అధికారులు పోడుభూముల గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా సభల్లో లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించడం జరిగిందని, ఏవైనా సమస్య ఉంటే తమకు తెలియజేయాలని అధికారులు తెలిపారు. అర్హులైనవారికి తప్పకుండా పైఅధికారులకు నివేదికలు సమర్పించి హక్కుపత్రాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జగదీశ్వరచారి, శెట్టిపల్లి సర్పంచి లత శ్రీనివాస్‌గౌడ్, స్థానిక ఎస్ఐ మధుసూదన్‌గౌడ్, టీఆర్ఎస్ నాయకులు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మండలానికి నేడు ఎమ్మెల్యే రాక

### టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి

**నిజాంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త** : పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన నిమిత్తం శనివారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి నిజాంపేట మండలానికి వస్తున్నారని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పరిపాటి సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## భూసార పరీక్షలపై రైతులకు అవగహన సదస్సు


రైతులకు భూసారపరీక్షలపై అవగహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

**కౌడిపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త:** భూసార పరీక్షల ఆధారంగా పంటలను సాగుచేసుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చనే ఉద్దేశంతో కృషి విజ్ఞాన కేంద్రంలో సంచార భూసార పరీక్ష (మొబైల్ వ్యాన్) కేంద్రం ద్వారా కెవికె శాస్త్రవేత్తలు రైతులకు, వ్యవసాయాధికారులకు శుక్రవారం నాడు అవగహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కెవికె సినియర్ శాస్త్రవేత్త డాక్టర్ నాయర్ నేల ఆరోగ్య పరిరక్షణ గురించి రైతులకు వివరించారు. శాస్త్రవేత్త రవికుమార్ సమస్యాత్మక భూములు, యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. సెద్య విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ప్రతాప్‌రెడ్డి భూసార పరీక్ష మరియు మట్టిఇ నమున సేకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ప్రతి యేడు భూసార పరీక్షలు చేసుకోవడం వల్ల కలిగే లాబాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 45 మట్టి నమున పరీక్షలు రైతుల సమక్షంలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎటిఎల్ ఎఒ స్వాతి, ఎఒ మౌనిక, ప్రేమలత, మెదక్ ఎటిఎల్ ఇంచార్జి వ్యవసాయాధికారి సుచరిత, కెవికె శాస్త్రవేత్తలు, రైతులు, ఆర్‌డబ్ల్యూఈపి విద్యార్థులు తదితరలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు

**నర్సాపూర్, నవంబర్ 25, ప్రభాతవార్త:** నర్సాపూర్ డివిజన్ కేంద్రంలో హైదరాబాద్ వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఆర్టీసీ బస్ డిపో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను శుక్రవారం జిల్లా ఆడిషనల్ ఎస్పీ బాలస్వామి, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుదరన్స్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ రిజినల్ మేనేజర్ సుదరన్స్ మాట్లాడుతూ ఆర్టీసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెచ్‌పి పెట్రోల్ బంక్‌లో వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్, డిజిల్ అందించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ రవిచందర్, ఏఎంఎఫ్ తిరుమల్లేశ్, బంక్ ఇంచార్జి శాకయ్య, డిపో ఇంచార్జి నరేందర్, సిబ్బంది శ్యాంసుందర్, వెంకట్‌గౌడు, సత్యనారాయణ, పోచయ్య పాల్గొన్నారు.


పెట్రోల్ బంక్‌ను ప్రారంభిస్తున్న జిల్లా ఆడిషనల్ ఎస్పీ బాలస్వామి

# హక్కు పత్రాలు ఇవ్వకుంటే ఆత్మహత్యలైనా చేసుకుంటాం

### గ్రామసభల్లో పోడుభూము రైతులు

**కొల్చారం, నవంబర్ 25 ప్రభాతవార్త:** పోడు భూముల హక్కుపత్రాలు ఇవ్వకుంటే ఆత్మహత్యలైనా చేసుకుంటామని కొల్చారం మండలం అంసానిపల్లి గ్రామానికి చెందిన రైతులు రమేష్, శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం అంసానిపల్లిలో పోడు భూముల గ్రామభను అధికారులు నిర్వహించారు. పోలీసుల పహారా మధ్య సర్పంచి మన్నె శ్రీనివాస్ అధ్యక్షతన పోడు భూముల గ్రామసభ నిర్వహించారు. సమావేశానికి ఎంపీడీవో ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో 31 మంది రైతులు పోడుభూములను సాగు చేస్తూ హక్కు పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఫారెస్ట్ అధికారులు, పంచాయతీ కార్యదర్శి క్షేత్రస్థాయిలో సర్వే చేసి 5 మంది రైతులు అర్హులని ప్రకటించారు. మిగతా 26 మంది రైతులు ఆర్డీవోకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ప్రవీణ్ సూచించారు. మరికొంత మంది రైతులు మాట్లాడుతూ గతంలో మేము పోడు భూములను సాగు చేశామని తెలిపారు. అర్హులైన రైతులు అందరూ ఆర్డీవోకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచి మన్నె శ్రీనివాస్ మాట్లాడుతూ పోడు భూములను సాగు చేసుకుంటున్న రైతులు ఆందోళన చెందవద్దని, ప్రతి ఒక్కరికీ హక్కు పత్రాలు మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు. అనంతరం రైతులు రమేష్, శ్రీనివాస్‌లు మాట్లాడుతూ తాతల కాలం నుంచి పోడు భూములను సాగు చేస్తున్నామని, హక్కు పత్రాలు మంజూరు చేయకుంటే ఆత్మహత్యలు చేసుకోవడానికైనా సిద్ధమని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, పంచాయతీ కార్యదర్శి పోచయ్య, కొల్చారం, రాంపూర్ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు అంజయ్య, విఠల్, సొసైటీ డైరెక్టర్ రమేష్ వరుణ్, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.


గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రవీణ్

# వాడి వేడిగా మండల సర్వ సభ్య సమావేశం

**నిజాంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశం వాడివేడిగా కొనసాగింది. ఈ మేరకు ఎంపీపీ దేశెట్టి సిద్దరాములు అధ్యక్షతన మండల సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై మండలంలో కొనసాగిన మరియు కొనసాగే పనుల గురించి చర్చించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్ మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చి కార్యక్రమాలు చేపట్టాలని, మంత్రి చేతుల మీదుగా 104 డబుల్‌బెడ్‌రూమ్‌లకు భూమిపూజ నిర్వహించిన ఇప్పటివరకు అధికారులనుండి ఎలాంటి స్పందన లేదన్నారు. అనంతరం వ్యవసాయశాఖ అధికారి సతీష్ మాట్లాడుతూ యాసంగి పంటకు 49 టన్నులయూరియా, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని డిసెంబర్ మొదటి వారంలో రైతుబంధు ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. అనంతరం ఎంపీపీ దేశెట్టి సిద్దరాములు వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులతో చర్చించారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో వెంకటలక్ష్మి, ఇంచార్జ్ తహశీల్దార్ గంగాప్రసాద్, వైస్ ఎంపిపి అందె ఇందిరా కొండల్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అమరసేనారెడ్డి, సర్పంచులు అనూష, నర్సింహారెడ్డి, లద్ద ప్రీతి, తమ్మన్నగారి కృష్ణవేణి, ఎంపిటీసిలు లహరి, కో ఆప్షన్ గౌస్, బాల్‌రెడ్డి, సురేష్, రాజిరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


సర్వసభ్య సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న ఎంపీపీ

# చేపల పంపిణీతో మత్స్యకారులకు చేయూత


వెల్జాల్‌లో చేపలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్


కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**తలకొండపల్లి నవంబర్25,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని మత్స్యకారులకు చేపపిల్లల పంపిణీతో వారికి చేయూతని అందిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్,రాంపూర్ గ్రామాల్లో చేప పిల్లలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వెల్జాల్ గ్రామంలోని సహదేవి సముద్రంలో రాంపూర్ గ్రామంలోని సూర్యారావు చెరువులో చేప పిల్లలను ఆయా గ్రామాల సర్పంచ్‌లు సంగీత శ్రీనివాస్ యాదవ్,శ్యాంసుందర్ రెడ్డిల ఆధ్వర్యంలో చేపలను పంపణీ చేశారు.మత్స్యకారుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు.చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేయడంతో వారికి ప్రోత్సాహించినట్లు ఉంటుందని వారు మరింత అభివృద్ధి చెందింది ఎందుకు అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.అన్ని వర్గాల ప్రజలు కెసిఆర్ పాలనను హర్షిస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో టిఎస్ఎస్ ఓ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన చెట్లు నాటి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో మొక్కలను పెంచిన ప్రభుత్వం కేవలం టిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఇప్పటివరకు ఆ విధంగా ఏ ప్రభుత్వం కృషి చేయాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వెల్జాల్ సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్,జిల్లా కో ఆప్షన్ సభ్యులు ముజాపూర్ రెహామాన్,మాజీ ఎంపిపి,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్,ఎంపిటిసి అంబాజీ,రైతు కమిటీ అధ్యక్షుడు నరసింహ ,సింగిల్ విండో వైస్ చైర్మన్ కూన రవి,చంద్రయ్య హైమావతి,రామస్వామి,జూలపల్లి నాయకులు విజయ్ కుమార్ రెడ్డి,ఉప సర్పంచ్‌లు అజీజ్,మోహన్ రెడ్డి,రాంపూర్ యాదయ్య,దస్తగిరి,యాదయ్య,దేవాలయ కమి టీ చైర్మన్ శ్రీశైలంతో పాటు ఆయా గ్రామాల టిఆర్ఎస్ కార్యకర్తలు,పాల్గొన్నారు.

### చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకి గార్డెన్‌లో శుక్రవారం మండలానికి మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.మండల డిప్యూటీ తహసీల్దార్ సంతోష్‌ల ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కెసిఆర్ మేనమామ రూపంగా ఆడబిడ్డల పిల్లలకు 1లక్ష 116 రూపాయలు పార్టీలకతీతంగా అందరికి అందించే ఆదుకుంటున్నాడని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని పథకాలు దేశంలో ఎక్కడ లేవని ఆయన కొనియాడారు.అనంతరం లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సంతోష్,ఎంపిడివో శ్రీకాంత్,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్‌లు లలిత జ్యోతయ్య,చంద్రయ్య,రమేష్ యాదవ్ ,స్వప్న, భాస్కర్ రెడ్డి,హైమావతి రమేష్,కుమార్ రైతు కమిటీ అధ్యక్షుడు నరసింహతో పాటు ఆయా గ్రామాల కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

### -గిరిజనుల ఆధ్వర్యంలో ర్యాలీ,ధర్నా,తహసీల్దార్‌కు వినతి

**కొడంగల్,నవంబర్ 25ప్రభాతవార్త** సర్వేల పేరుతో కాలఅయాపన చేయక ప్రభుత్వం తక్షణమే సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు అందించి సమస్యను పరిష్కారించాలని గిరిజన సంఘం నాయకులు కాంగ్రేస్ పార్టీకి చెందిన మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్,కాంగ్రేస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు తార్యానాయక్,ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు సూర్యానాయక్‌లు డిమాండ్ చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తు పోడు భూముల సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో శుక్రవారం గిరిజనులు,గిరిజన మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు నినాదాలతో నిరసన ర్యాలీ చేపట్టారు.అనంతరం అక్కడే బైఠాయించి తమకు పట్టాలివ్వాలని ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 2006 అటవీ చట్టాన్ని అనుసరించి సర్వేలతో కాలయాపన చేయకుండా ప్రభుత్వం వెంటనే సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం పోడు భూములకు పట్టాలిస్తామని ప్రకటించిన అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా పోడు భూముల పట్టాలకై 13 లక్షల ధరఖాస్తులు రాగా పోడు కమిటీ 6 లక్షల ధరఖాస్తులకు అమోదం తెలుపడం ఎంతవరకు సమంజసమన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అటవీ భూములను కార్పోరేటర్‌లకు కట్టబెట్టాలనే దురుద్దేశ్యంతో పోడు భూముల పట్టాలు ఇవ్వక అట్టి భూముల్లో కందకాలు తవ్వి హరితహరం మొక్కలు నాటుతూ పోడు రైతులను అయోమయానికి గురి చేస్తుండడం సరికాదన్నారు.వందల సర్వే చేపట్టి మళ్ళీ సర్వేల పేరుతో ప్రభుత్వం పోడు రైతులకు అధికారులకు మద్య యుద్ధ వాతావరణం కల్పిస్తున్నదని ఆరోపించారు.మరో పక్క కొడంగల్ ప్రాంతంలో ఏళ్ళ కాలం నుంచి సాగులో ఉన్న పోడు రైతులకు పట్టాలు ఇవ్వకుండా అధికార పార్టీకి చెందిన వారికే పట్టాలు ఇవ్వాలని ప్రయత్నిస్తుండడం భావ్యం కాదన్నారు.పోడు భూముల పట్టాల ఎంపికలో పారదర్శకత పాటిస్తు అర్హులైన గిరిజనులకు పట్టాలు అందించాలని లేని పక్షంలో గిరిజన సంఘం అద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.ధర్నా కార్యక్రమానికి యువజన కాంగ్రేస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు సంఘీభావం తెలిపారు.అనంతరం వివిధ డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ బుచ్చయ్యకు అందజేశారు.


తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న గిరిజనులు

# ప్రతి ఒక్కరూ ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ యాదగిరి

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 25, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నియమాల ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని రామాయంపేట మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 26, 27న తిరిగి డిసెంబర్ 3, 4 తేదీలలో ప్రత్యేక ఓటర్‌నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ 2023 లో బాగంగా నిర్వహించే ప్రత్యేక క్యాంపేయిన్‌లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటురుగా నమోదు చేసుకునేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి బూతుస్థాయి అధికారి సంబంధిత పోలింగ్ కేంద్రానికి ఉదయం 10 గంటలకు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. జనవరి 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతను గుర్తించి ఫారం-6 ద్వారా ఓటురుగా నమోదు చేయాలని, ఇందుకు గాను బిఎల్‌ఓలు ఇంటింటికి తిరిగి 18సంవత్సరాలు ఓటరు జాబితాలో ప్రముఖుల పేర్లు తప్పిపోకుండా చూసుకోవాలని, ఒకవేళ లేనట్లయితే వారి పేర్లు నమోదు చేయాలని ఆయన వివరించారు. ఫామ్-6 ద్వారా ఓటర్ నమోదు, 6-ఆ ద్వారా ఆధార్‌లింక్, ఫామ్-7 ద్వారా చనిపోయిన వారి పేర్లను తొలగించడం, ఫామ్-8 ద్వారా చిరునామా బదిలీ తదితర మార్పులు చేపట్టేందుకు ఫారాలు, బ్యానర్‌లు తమ వెంట పోలింగ్ స్టేషన్‌వద్ద అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అర్హత ఉన్న వారందరూ ఓటరు జాబితాలో నమోదైనది లేనిది పరిశీలించి అధికారికి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఇందుకు గాను వార్డుఆఫీసర్లు, ప్రజాప్రతినిధులు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## బ్యాంకు సేవలు, అక్షరాస్యతపై అవగాహన సదస్సు

**చౌడాపూర్ నవంబర్25,ప్రభాతవార్త :** తెలంగాణ గ్రామీణ బ్యాంక్,చౌడపూర్ శాఖ మేనేజర్ సతీష్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో టిజిబి బ్యాంకు సదుపాయాల గురించి ప్రజలకు వివరించేలా అక్షరాస్యత అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.మేనేజర్ సతీష్ మాట్లాడుతూ...బ్యాంకు ద్వారా లబ్ధిదారులు పొందే సేవలు ,ఖాతాలు తెరవడం,డిపాజిట్లు,అప్పు సదుపాయాలు, ప్రధానమంత్రి బీమా యోజన,ఎస్బిఐ జనరల్ మరియు ఎస్‌బిఐ జీవిత బీమా పథకాల గురించి ప్రజలకు వివరించి,బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ తెలిపారు.జానపద కళాకారులు బ్యాంకుల యొక్క సేవలు,సదుపాయాల గురించి ప్రజలకు అర్థమయ్యే విధంగా పాటల ద్వారా ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జడ్పిటిసి రాందాస్,సర్పంచ్ రంగారెడ్డి,ఎంపిటిసి శంకర్,పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి,బ్యాంకు సిబ్బంది నవీన్,వెంకటేష్,ప్రశాంత్,హాజీ,సిసి అరుణ,వివోఏలు రామకృష్ణ,మౌనిక,అలవేలు, ఉపసర్పంచ్ శివకుమార్, నర్సింలు, అశోక్,గౌస్, డ్వాక్రా మహిళా సంఘం పాల్గొన్నారు.

## గడువు దాటిన పురుగు మందులను విక్రయించొద్దు

**బొంరాస్‌పేట్,నవంబర్25,ప్రభాతవార్త :** గడువుదాటిన పురుగుమందులను విక్రయించరాదని మండల వ్యవసాయ అధికారి పద్మావతి ఫెర్టిలైజర్ షాప్ యాజమానులకు సూచిం చారు. శుక్రవారం మండల పరిధిలోని తుంకిమెట్లలోఉన్న నంది ఫెర్టిలైజర్స్ షాప్‌ను ఆమె సందర్శించి స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించి అవస రమైన సూచనలు చేయడం జరిగిందన్నారు.గడువుదాటిన పురుగు మం దులు షాప్‌లో ఉండరాదని,వాటిని అమ్మిన షాప్ యాజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.రైతులు కొనుగోలు చేసిన మందులకు కచ్చితంగా బిల్స్ ఇవ్వాలన్నారు.కార్యక్రమంలో ఎఈఓ రేణుక పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉచిత ఫిజియోథెరపిని ఉపయోగించుకోవాలి

**బొంరాస్‌పేట్,నవంబర్25,ప్రభాతవార్త :** డాక్టర్ మల్లేషం అధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం నాడు ఉచితంగా ఫిజియోథెరపి చేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి, వేణుగోపాల్ అన్నారు.ఈ ఫిజియోథెరపిని ప్రతి శుక్రవారం నిర్వహిం చడం జరుగుతుందని,విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,సిఆర్పిలు పాల్గొన్నారు.

## అడవి బిడ్డలకు అండగా ఉంటా : ఎమ్మెల్యే

**బొంరాస్‌పేట్,నవంబర్25,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలం గిర్కబాయితాండను ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి స్వయంగా కాలినడకన తాండకు వెళ్ళి అక్కడ రోడ్డును పరిశీలించారు.ఈ సందర్భంగా అడవి బిడ్డలకు అండగా నేనుంటాను అని అన్నారు.తాండవాసులు గురువారం నాడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువేళ్ళగా సమాచారం తెలుసుకున్న అయన అందుకు వెంటనే తాండకు కాలినడకన వెళ్లి అక్కడ ఉన్న సమస్యలు ప్రధానంగా రోడ్డు,అంగన్‌వాడి పాఠశాల,వాగును ఎమ్మెల్యే పరిశీలించారు.సమస్యలను చూసిన ఎమ్మెల్యే వెంటనే అధికారులతో మాట్లాడి రోడ్డు పనులను వెంటనే చేస్తానని వారికి హామీ ఇచ్చారు.గత ఎన్నికలలో ఇచ్చిన మాటప్రకారం వంతెన నిర్మిస్తామని,అవసరమైన భవనాలు,తాండఅభివృద్ధి కోసం పనులను చేస్తామని అన్నారు.అనంతరం మండలాని చెందిన 13మంది లబ్ధిదారులకు 6లక్షల 15వేల 5వందల రూ.,ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్,ఎంపిటీసి,పార్టీ నాయకులు యాదగిరి, మహేందర్‌రెడ్డి,సుదర్శన్‌రెడ్డి,నరేష్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## పోడుభూముల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని తీర్మానం

**పూడూరు, నవంబర్ 25, ప్రభాతవార్త :** పోడుభూముల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్కరికి పట్టా సర్టిఫికెట్లు తప్పకుండా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పూడూరు మండలం తిర్మలాపూర్ గ్రామ పంచాయతీలో గ్రామసభ తీర్మానం చేసింది. పోడుభూముల పరిష్కారంకోసం డిప్యూటీ తహసీల్దారు మోహన్ సమక్షంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కమ్లీబాయి పెంటయ్య అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో పోడుభూముల పట్టాలకోసం దరఖాస్తు చేసుకున్న 174 మంది రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూడూరు మండలంలోనే మారుమూల గిరిజన గ్రామ పంచాయతీగా పేరున్న తిర్మలాపూర్,దాని అనుబంధ గ్రామం రాకంచెర్లలో తమ పూర్వీకులనుండి భూములను సాగు చేసుకుంటున్న తమకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం అర్హులైన రైతుల కు పట్టాలు ఇవ్వకుంటే రైతుల సమక్షంలో ఉద్యమం చేసేందుకుకూడా వెనుకాడమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంట య్య,పంచాయతీ కార్యదర్శి గోవింద్,వార్డు సభ్యులు రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**కుల్కచర్ల నవంబర్25,ప్రభాతవార్త :** రైతులు తెలంగాణ ప్రభుత్వం ద్వార ఏర్పాటు చేస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి సత్య హరిశ్చందర్,ఎపిఎం శోభ అన్నారు.శుక్రవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని సాల్వీడ్ గ్రామంలో సెర్ప్ ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు కాబడుతున్న వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరిధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని దళారులను నమ్మి మోసపోకుండా రైతులకు లబ్ధి చేకూర్చే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మాలని,ధాన్యాన్ని బాగా ఆరబెట్టిన తర్వాతే కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని తద్వార ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుందని వారు రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కేబి రాజు.సర్పంచ్ బాలయ్య,టిఆర్ఎస్ పార్టి కుల్కచర్ల మండల అధ్యక్షుడు శేరి రాంరెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ కొండయ్య,గ్రామ సంఘం అధ్యక్షులు,మహిళా సంఘాల సభ్యులు,రైతులు,సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి

**ఆమనగల్లు, నవంబర్25, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సురేం ద్రరావు శుక్రవారం పలు పాఠశాలలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆమ నగల్లు, తలకొండపల్లి, కడ్తాల మండలాల ప్రభుత్వ పాఠశాలలు, కెజివిబి పాఠ శాలలను ఆయన సందర్శించి పలు అంశాల గురించి తెలుసుకున్నారు. స్థానిక మండల విద్యాధికారి సర్దార్‌నాయక్ డిఈఓ పర్యటనలో పాల్గొని ఇక్కడి స్థితిగ తులను వివరించారు. కడ్తాల మండలంలోని కెజివిబి పాఠశాలలో విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం పాఠశాలలో అందుతున్న సేవల ను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర బృందం నిర్వహిస్తున్న తనిఖీలను అయన పరిశీలించారు. ఎంఆర్‌సిలో జరుగుతున్న బౌతికశాస్త్రం, హిందూ కాంప్లేక్స్ సమావేశాలలో ఆయన పాల్గొని అక్కడ పలు సలహాలు, సూచనలు అందజేశా రు. అనంతరం తలకొండపల్లి మండలం సూర్యతండా, లక్ష్మీతండా ప్రభుత్వ పాఠశాలలను ఆయన సందర్శించారు. ఆమనగల్లు మండలంలోని కస్తూ రిభాగాంధి పాఠశాలను ఆయన సందర్శించి నాన్ టీచింగ్ సిబ్బంది పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంకితభావంతో పనిచేసి విద్యార్థుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. పనితీరు మార్చుకోకపోతే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

**మేడ్చల్, నవంబర్ 25 ప్రభాతవార్త :** ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యాంశాల్లో క్రీడలను బాగం చేసి విద్యార్థులను ప్రోత్సహించాలని అర్జున అవార్డు గ్రహిత, ప్రముఖ అంతర్జాతీయ ఆర్కిస్టిక్ రోలరు స్కేటర్ అనూప్ కుమార్ యామ అన్నారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని డీఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో స్పోర్ట్స్ మీట్ సిజన్ 1 పేరుతో అంతర్‌పాఠశాలల విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. నగరంలోని సుమారు వంద పాఠశాలల నుండి 1200 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. పోటీలను ప్రారంభిం చిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు పోటీతత్వాన్ని ఎదుర్కొనేందుకు విద్యనే కాకుండా క్రీడల్లో రాణిస్తే మానసిక ఉల్లాసం పెరిగి విద్యపై దృష్టి సారించే వీలు కలుగుతుందని అన్నా రు. కాని నేడు విద్యార్థులు సెల్‌ఫోన్, టీవీ, కంప్యూటర్లపైనే అసక్తి కనబరుస్తూ క్రీడలపై దృష్టి సారించని మూలంగా మానసిక ఉల్లాసం కొరవడి అనారోగ్యం పాలవడమే కాకుండా అధిక వత్తిడికి లోనౌతూ ఏకాగ్రతను కోల్పోతున్నా రన్నారు. జీవితంలో ఎప్పటికి వ్యక్తిని ఉత్సాహంగా ఉంచే శక్తి కేవలం క్రీడలకే ఉందని, కావున విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులో ఏదైన ఒక క్రీడలో ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్కేటింగ్, టేబుల్ టెన్నిస్, స్విమ్మింగ్, ఆర్చరీ, కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ఫౌండ్ చైర్మన్ దయానంద్ అగర్వాల్ మెడల్, సర్టిఫికెట్‌లను అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు గార్వ్ అగర్వాల్ , అంజని కమార్ అగర్వాల్, ఫౌండర్ ప్రిన్సి పల్ ప్రసాద్ రావు, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ భరత్ కుమార్, విద్యార్థినీ విద్యా ర్థులు పాల్గొన్నారు.



మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న న్యాయవాదులు

## మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసిన న్యాయవాదులు

**గజ్వేల్, నవంబరు 25 (ప్రభాతవార్త):** పట్టణంలో 14 రోజుల నుండి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పార్థసారథిరాజు ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు, నిరసన కార్యక్రమాలు పెద్దఎత్తున జరిగాయి. శుక్రవారం న్యాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌లు కల్పించి న్యాయవాదుల సమస్యలతో పాటు గజ్వేల్‌కు సబ్‌కోర్టు మరియు జిల్లా కోర్టును ఏర్పాటు గురించి మంత్రికి వివరించారు. వారు సానుకూలంగా స్పందించి న్యాయ సెక్రటరీకి పిలిపించి తక్షణమే ఫైల్‌ను ఫార్వర్డ్ చేయమని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చెప్పినట్లు పేర్కొన్నారు. న్యాయవాదుల సమస్యపై స్పందించినందుకు న్యాయవాదులందరూ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు అశోక్‌రెడ్డి, బాలముకుందరెడ్డి, బాగయ్య, ఎన్నెల్లి స్వామి, ప్రశాంత్, అరుణ్‌కుమార్, ఎల్లం, వనం భాస్కర్ తదితరులు ఉన్నారు.

## పేదలకు అండగా సిఎం సహాయనిధి

### -డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి

**ములుగు, నవంబరు 25 (ప్రభాతవార్త):** పేదలకు సిఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అన్నసాగర్ గ్రామానికి చెందిన గడివెనుక కనకయ్యకు రూ.లక్ష, ములుగు గ్రామానికి చెందిన నాగులుకు రూ.లక్షా 50వేలు, కనకయ్యకు రూ.లక్ష, చెన్నారంకు రూ.లక్ష, కనకయ్యకు రూ.లక్షా 37వేలు, సురేష్‌కు రూ.48వేల చొప్పున మొత్తం రూ.6.71 లక్షల సిఎం సహాయనిధి చెక్కులు మంజూరు కాగా వాటిని లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య పరిస్థితి బాగాలేక ప్రైవేటు ఆసుపత్రులలో లక్షలు చెల్లించే ఆర్థిక స్తోమత లేని పేదవారికి సిఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి బొడ్డు ప్రవీణ్, ఉపసర్పంచ్ సురేష్, వార్డు సభ్యుడు నగేష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీరాములు, రమేష్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

## పురపాలన అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ మంత్రి కెటిఆర్

### మున్సిపల్ చైర్మన్స్ ఛాంబర్ రాష్ట్ర చైర్మన్ రాజువెన్‌రెడ్డి



మున్సిపల్ చైర్మన్ రాజమౌళిని సన్మానిస్తున్న రాజువెన్‌రెడ్డి

**గజ్వేల్, నవంబరు 25 (ప్రభాతవార్త):** దేశంలో పురపాలన, అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్‌గా మంత్రి కెటిఆర్‌ను పేర్కొనడం గర్వంగా ఉందని రాష్ట్ర మున్సిపల్ చైర్మన్స్ ఛాంబర్ చైర్మన్ రాజువెన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ మున్సిపాలిటీలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అనడానికి స్వచ్ఛసర్వేక్షన్ అవార్డులే నిదర్శనమని, ఢిల్లీలో స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు అందుకున్న మున్సిపల్ చైర్మన్‌లు ఛాంబర్ తరపున ఘనంగా సన్మానించారు. అందులో భాగంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ గజ్వేల్ పట్టణానికి స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి సత్యం, రజిత, మంజుల, అనురాధ, జమున, కరుణ, జయబాబు పాల్గొన్నారు.

## మైనార్టీల సమస్యలపై హోంమంత్రికి విన్నపం



హోంమంత్రి మహమూద్ అలీకి సమస్యలను విన్నవిస్తున్న కలీం

**తొగుట, నవంబర్ 25, ప్రభాతవార్త:** డిప్యూటీ సిఎం, హోం శాఖ మంత్రి మహమూద్ అలీ గజ్వేల్ పర్యటనకు వచ్చిన సందర్భంగా మండల కో-ఆప్షన్ సభ్యులు కలిమొద్దీన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హోం మంత్రికి మైనార్టీల సమస్యలను విన్నవించగా సానుకూలంగా స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు కలీమొద్దీన్ తెలిపారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చిన హోం శాఖ మంత్రికి అయన కృతజ్ఞతలు తెలిపారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : ఎంపిపి

**కొండపాక, నవంబర్ 25, ప్రభాతవార్త :** ప్రాథమిక అరోగ్య కేంద్రానికి వచ్చే పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత డాకర్లు, వైద్య సిబ్బందిపై ఎంతైనా ఉందని ఎంపిపి ర్యాగల సుగుణదుర్గయ్య అన్నారు. శుక్రవారం కుకునూర్‌పల్లి పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా అమె మాట్లాడుతూ కుకునూర్‌పల్లి పిహెచ్‌సి నిర్వహణకు సంవత్సరానికి రూ.3లక్షలచొప్పున ప్రత్యేకనిధులు మంజూరు వచ్చాయన్నారు. రోగులకు అనుగుణంగా నిధులు ఖర్చు చేయాలన్నారు. పేదలకు వైద్య సేవలు అందించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన సహించేదిలేదన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి భూరమైన భూములుగౌడ్, మెడికల్ అఫీసర్ నివేదిత, సుకుమార్, సీనియర్ అసిస్టెంట్ సుమిత్రదేవి స్టాఫ్ నర్సు శ్వేత, జూనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి ర్యాగల సుగుణదుర్గయ్య

# పోలీసులు సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి

### సిద్దిపేట ఎసిపి దేవరెడ్డి

**బెజ్జంకి, నవంబర్ 25, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌ను సిద్దిపేట ఏసీపీ చల్లా దేవరెడ్డి, రూరల్ సీఐ జానకీరాంరెడ్డితో కలిసి శుక్రవారం సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులకు ఎస్ఐ నరేష్‌రెడ్డి పూలమొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఏసీపీ దేవరెడ్డి మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సమర్ధవంతంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరూ సాంకేతికంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలీసు అధికారులు తరచుగా తమకు కేటాయించిన గ్రామాలను సందర్శించాలన్నారు. సైబర్ క్రైమ్, అన్‌లైన్ మోసాలు, భరోసా సెంటర్, షీ టీమ్‌పై అవగాహన కల్పించాలన్నారు. డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలన్నారు. పాత నేరస్థులకు కదలికలపై ఎప్పటికప్పుడుకు వచ్చే ఫిర్యాదుదారులను గౌరవించాలన్నారు. వచ్చిన ఫిర్యాదును అన్‌లైన్‌లో ఎంట్రీచేసి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. పరేడ్, నీట్ డ్రెస్ టర్న్అవుట్, రికార్డు నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిన సిబ్బందిని అభినందించి రివార్డు కోసం సిఫార్సు చేయాలన్నారు.



రికార్డులను తనిఖీ చేస్తున్న సిద్దిపేట ఏసీపీ దేవరెడ్డి



మండల పరిషత్ కార్యలయ అధికారికి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### సిఐటియు నాయకులు గోపాలస్వామి

**మిరుదొడ్డి, నవంబర్ 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం బీమా సౌకర్యం కల్పించాల్సి ఉన్న అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలతో పాటు బీమా సౌకర్యం, గుర్తింపుకార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న కార్మికులు మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి పలు డిమాండ్లతోకూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు గుర్తింపుకార్డులు ఇచ్చి యూనిఫామ్, సబ్బులు, నూనెలు, చెప్పులు, పారలు, పనిముట్లు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. వారంలో ఒకరోజు కూడా సెలవు ఇవ్వకుండా కార్మికుల శ్రమను దోపిడిచేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. కార్మికులను వేధింపులకు గురిచేయడం మానుకోవాలన్నారు. మల్టి పర ్పస్ విధానాన్ని రద్దుచేయాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే అందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, కార్మికులు మద్దెల అంజయ్య, సత్తయ్య సురేందర్, వెంకట్‌రెడ్డి, పర్శయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్, కార్పొరేటర్లకు

## రూ. 5 వేలతోపాటు హెల్త్‌కార్డులు అందించాలని తీర్మానం



పాలక మండలి సభ్యులకు కరపత్రాలు అందిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, నవంబర్ 25, ప్రభాతవార్త :** రాష్ట్ర మున్సిపల్ కౌన్సిల్ ఫోరం రాష్ట్ర చైర్మన్ బుక్యా రాముడునాయక్ శుక్రవారం సిద్దిపేటకు విచ్చేసి మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సుతో పాటు పాలక వర్గాన్ని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీ కౌన్సిల్ ఏజెండాలో చైర్మన్, కార్పొరేటర్, కౌన్సిలర్లకు పింఛన్ రూ. 5 వేలతో పాటు హెల్త్ కార్డులు అందించాలని కోరుతూ మున్సిపాలిటీ సమావేశాలల్లో ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రభుత్వానికి అందించేలా చూద్దామన్నారు. అనంతరం మున్సిపల్ కౌన్సిల్ ఫోరం ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను పాలకమండలి సభ్యులకు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు, కౌన్సిలర్లు ధర్మవరం బ్రహ్మం, నాగరాజురెడ్డి, కెమ్మసారం ప్రవీణ్, నాయిని చంద్రం, తాడూరి సాయిఈశ్వర్‌గౌడ్, కో-అప్షన్ సభ్యులు మేర సత్తయ్య, టిఆర్ఎస్ నేత వంగ తిరుమల్‌రెడ్డి పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడాకారుడికి ఆర్థిక సహాయం

**మెదక్, నవంబర్ 25, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం రుద్రారం గ్రామానికి చెందిన క్రికెట్ ఆటగాడు శ్రీకాంత్ ఇటీవల బెంగళూరులో నిర్వహించిన టీ20లో పాల్గొని హైదరాబాద్ జట్టుకు ఆడాడు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న శ్రీకాంత్‌కు ద్వారాక ట్రస్ట్ చైర్మన్ మ్యాడం బాలక్రిష్ణ ఆర్థిక సహాయం పంపగా చందంపేట ఎంపీటీసీ శివకుమార్ శుక్రవారం అతడికి అందించారు. భవిష్యత్తులో అన్నివిధాలా ఆదుకుంటానని మ్యాడం బాలక్రిష్ణ మాటిచ్చినట్లు ఆయన తెలిపారు.

## టి.ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ నూతన కమిటీ

**సిద్దిపేట రూరల్, నవంబర్ 25, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు తిరుపతి నాయక్ అధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలలో జిల్లా అధ్యక్షులుగా ఎం.శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యక్షులుగా నిమ్మ అశోక్, ప్రధాన కార్యదర్శిగా తిరుపతి నాయక్, అర్గనైజింగ్ కార్యదర్శిగా దేవేందర్ నాయక్, కోశాధికారిగా రాహుల్ నాయక్‌ను ఎన్నుకున్నారు. అలాగే రాష్ట్ర కమిటీలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా యాదగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా హనుమంతు నాయక్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాలోత్ తిరుపతి నాయక్ మాట్లాడుతూ ట్రైబల్ జర్నలిస్టు సంక్షేమం కోసం అసోసియేషన్ ప్రారంభించినట్లు తెలిపారు. ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకుందామన్నారు. ప్రభుత్వం ట్రైబల్ జర్నలిస్టులను గుర్తించి డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలన్నారు. గిరిజన బంధును అమలు చేసి మొదటి ప్రాధాన్యత జర్నలిస్టులకు ఇవ్వాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీని పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. తమపై నమ్మకం ఉంచి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవులు అప్పగించిన జిల్లా కమిటీ సభ్యులకు శ్రీనివాస్ నాయక్, తిరుపతి నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు మండలానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి రాక

**వెల్దుర్తి, నవంబర్25 ప్రభాతవార్త:** మండలంలో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించడానికి ఈ నెల 26న శనివారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి రానున్నారని ఎంపీపీ స్వరూపనరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్ గౌడ్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భూపాల్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు శంశెరెడ్డిపల్లిలో వైకుంఠధామం ప్రారంభించనున్నారని, అనంతరం చర్లపల్లి, ఆరెగూడెం, దామరంచ, ధర్మారం, అందుగులపల్లి, మహమ్మద్‌నగర్ తండా, మానె పల్ల గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభో త్స వాలు చేయనున్నారని తెలిపారు. అలాగే వివిధ గ్రామాల్లో కళ్యాణలక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అందరూ హాజరై ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## బస్సు సర్వీస్ కల్పించినందుకు డిఎంకు కృతజ్ఞతలు

**కొల్చారం, నవంబర్ 25 ప్రభాతవార్త:** మెదక్ నుంచి రాత్రిపూట బస్సు సర్వీస్ కల్పించినందుకు డిపో మేనేజర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు రంగంపేట గ్రామ సర్పంచి బండి సుజాతరమేష్ అన్నారు. రంగంపేటలో ఈ నెల 16వ తేదిన పంచాయతీ కార్యాలయం వద్ద మెదక్ ఆర్టీసీ ఆధ్వర్యంలో 'ప్రజల వద్దకు ఆర్టీసీ' నిర్వహించారు. కార్యక్రమంలో బండి సుజాత రమేష్ డిపో మేనేజర్‌ను ప్రయాణికుల సౌకర్యార్థం రాత్రి 9 గంటలకు మెదక్‌నుండి వయా పోతంశెట్టిపల్లి, చిన్నఘనపూర్, వరిగుంతం, సంగాయిపేట, రంగంపేట, దుంపలకుంటల మీదుగా సంగారెడ్డి వరకు బస్ సర్వీస్ నడపాలని కోరగా, దీనిపై స్పందించిన మెదక్ డిపో మేనేజర్ రవిచందన్ రెండు రోజుల నుంచి రంగంపేట స్టేజ్‌వద్ద నుండి పటాన్‌చెరుకు నడుస్తుంది. ఈసందర్భంగా గురువారం రాత్రి ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు సర్వీస్ సౌకర్యం కల్పించినందుకు రంగంపేట బస్‌స్టాండ్ వద్ద రంగంపేట గ్రామస్తులందరూ బస్సు డ్రైవర్, కండక్టర్‌లకు స్వీట్లు తినిపించి టపాకాయాలు కాల్చి సంబరాలు నిర్వహించి డిపో మేనేజర్‌కు ప్రత్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి బండి సుజాతరమేష్, గోకని రాజాగౌడ్, కొమ్ముల రవీందర్‌గౌడ్, చిట్కుల సురేష్, మచ్చ శ్రీనివాస్, గాండ్ల కృష్ణ, సంగమేశ్వర్, విష్ణువర్ధన్‌రెడి, కండక్టర్, అల్లి నాగరాజు, బొజ్జ వీరేశం, రంగయ్య పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందచేత

**మెదక్, నవంబర్ 25, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వర్షానికి చిన్న శంకరంపేట మండలం టీ.మాందాపూర్ గ్రామానికి చెందిన పోచయ్య నివాసం కూలిపోయింది. ఆదుకోవాలని అధికారులను కోరగా, బాధితుడికి ప్రభుత్వం నుండి మంజూరైన రుపాయలు రూ. 3,200లను శుక్రవారం ఆర్ఐ శ్రీహరి శుక్రవారం అందించారు. కార్యక్రమంలో సర్పంచి బిక్షపతి గౌడ్, ఎంపీటీసీ చంద్రం ప్రసాద్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి ప్రమోదలు ఉన్నారు.

## నీటి గుంటల పడి రైతు మృతి

**దుబ్బాక, నవంబర్ 25, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి రైతు మృతిచెందిన సంఘటన దుబ్బాక మండలంలోని పోతారెడ్డిపేట గ్రామంలో జరిగింది. మృతికి సంబంధించి భూంపల్లి ఏఎస్ఐ భిక్యా నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన చిట్టబోయిన లక్ష్మణ్(39) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. గురువారం సాయంత్రం వేళ ఇంటి నుండి పొలం వద్ద ఉన్న పశువులకు నీరు తాపడానికి వెళ్లాడు. రాత్రి 8 గంటలు అవుతున్నప్పటికీ ఇంటికి రాకపోవడంతో భార్య నర్సవ్వ ఫోన్ చేయగా స్విచ్చాఫ్ రావడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. 9 గంటలకు కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి వెతకగా పొలం వద్ద ఉన్న నీటి గుంటలో పడిఉన్న మృతదేహాన్ని చూసి భూంపల్లి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని నీటి గుంటలో నుండి బయటికి తీసి పోస్టుమార్టు నిమ్మిత్తం దుబ్బాక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతినికి భార్య, ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. మృతుని భార్య నర్సవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి మృతి చెందాడని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టడం జరిగిందని భూంపలి ఏఎస్ఐ భిక్యా నాయక్ తెలిపారు.

## చేపల వేటకు వెళ్లి రైతు మృతి

**నర్సాపూర్, నవంబర్ 25, ప్రభాతవార్త:** చేపలవేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ఓ రైతు మృతి చెందిన సంఘటన నర్సాపూర్ మండలం నారాయణపూర్ గ్రామంలో శుక్రవారం జరిగింది. ఎస్సై గంగరాజు కథనం ప్రకారం... నారాయణపూర్ గ్రామానికి చెందిన నీరుడి ఆంజనేయులు (30) గ్రామ సమీపంలోఉన్న దోసలి చెరువులో గురువారం సాయంత్రం 6 గంటలకు చేపల వేటకు వెళ్లితున్నట్లు భార్యకు చెప్పి వెళ్లాడు. శుక్రవారం ఉదయం 10 గంటలు దాటినా అతడు ఇంటికి రాకపోయేసరికి అనుమానంతో మృతుని భార్య యశోద గ్రామస్తులను కొందరిని చెరువు వద్దకు తీసుకువెళ్లి వెతకగా చెరువు తూము వద్ద తూటి పొదల్లో నీరుడి ఆంజనేయులు కాళ్లకు చేపల వల చుట్టుకుని నీటలో మునిగి మృతి చెంది కనిపించాడు. మృతుడికి భార్య, ఒక పాప, బాబు ఉన్నాడని ఎస్ఐ తెలిపారు. మృత్యుడి భార్య యశోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గంగరాజు తెలిపారు. కాగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందిన ఆంజనేయులు కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని సర్పంచ్ మహమ్మద్ ఇస్రాత్ ఫాతిమా మరియు మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు, కోశాధికారి పోశయ్య, నర్సింలు, గ్రామస్తులు తదితరలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పెద్దగుండావెల్లిలో పేకాటరాయుళ్ల అరెస్ట్

**దుబ్బాక, నవంబర్ 25, ప్రభాతవార్త :** మండలంలోని పెద్దగుండావెల్లి గ్రామంలో పేకాట ఆడుతున్న ఏడుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. శుక్రవారం పెద్దగుండావెల్లి గ్రామంలోని ఐకేపి ధాన్యం కొనుగోలు సెంటర్ సమీపంలో ఉన వ్యవసాయ క్షేత్రంలో ఏడుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి చేయడం జరిగిందన్నారు. ఈ దాడిలో ఏడుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న రూ.27,640 నగదుతోపాటు నాలుగు ద్విచక్ర వాహనాలు, ఏడు సెల్‌ఫోనులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

# న్యాయవాదుల పోరుకు అండగా నిలుస్తా

### మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి

**హుస్నాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త :** హుస్నాబాద్ ప్రాంతంలో సబ్‌కోర్టు ఏర్పాటయ్యే వరకు న్యాయవాదులకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి హామీ ఇచ్చారు. బార్ అసోషియేసన్ అధ్యక్షుడు సాయిని మల్లేశం ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలేదీక్షలకు న్యాయవాది చిత్తారి రవీందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం హాజరై వారి సంఘీ భావాన్ని ప్రకటించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ పలు కేసుల్లో అపవాదుకు గురై తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకునేందుకు న్యాయస్థానానికి వస్తూ పోతూ ఉండే కక్షిదారులు హుస్నాబాద్‌లో సబ్‌కోర్టు ఏర్పాటుచేయని కారణంగా ఎన్నో వ్యయప్రయాసలకోర్చి దూరప్రాంతాలకు వెళ్లడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి, సింగిల్‌విండో అధ్యక్షుడు బొలిశెట్టి శివయ్య, మున్సిపల్ ఫోరం సభ్యురాలు చిత్తారి పద్మ రవీందర్, రామవరం గ్రామసర్పంచ్ బుర్ర ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ అక్కన్నపేట మండల అధ్యక్షులు జంగపల్లి అయిలయ్య, ఎస్‌టిసెల్ అధ్యక్షులు భీక్యా నాయక్, మీర్జాపూర్ గ్రామ ఉపసర్పంచ్ లావుడ్యా జవహర్‌నాయక్, నాయకులు వెన్న రాజు, న్యాయవాదులు బాకం సంపత్, సబ్బని శ్రీదేవి, పలువురు మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.



న్యాయవాదుల రిలే నిరాహారదీక్ష శిబిరంలో మాట్లాడుతున్న అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి

## తపాలశాఖ సేవలపై అవగాహన సదస్సు

**బెజ్జంకి, నవంబర్ 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో శుక్రవారం తపాలాశాఖ ఆధ్వర్యంలో తపాలా సిబ్బంది గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ తపాలాశాఖలో గల సుఖన్య సమృద్ధియోజన, సేవింగ్స్ స్కీం, జీవిత భీమా వంటి పథకాలపై అవగాహన కల్పించారు. ఖాతాను ప్రారంభించిన నాటి నుంచి కనీసం 14 ఏళ్ల గరిష్టం 21 ఏళ్ల వరకు ఖాతా నిర్వహించవచ్చునని తెలిపారు. రూ. 250తో ప్రారంభించిన ఖాతాలో ఒక ఆర్థిక సంవత్సరంలో గరిష్టంగా రూ. 1 లక్ష యాభై వేల వరకు జమ చేయవచ్చునని తెలిపారు. ఇతరత్రా సమాచారం కోసం సమీపంలో ఉన్న తపాల కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో తపాలాశాఖ సిబ ్బంది ఎస్‌పి రాజు, బిపిఎం శ్రీవిద్య, ఎబిపిఎం షేక్ సలీం, నాయకులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## టి.ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**కోహెడ, నవంబర్ 25, ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ అదేశాల మేరకు శుక్రవారం కోహెడ మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టియుఎఫ్) రాష్ట్ర నాయకులు గోవిందు వెంకటేశం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి అదుకోవాలన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, నవంబరు 25 (ప్రభాతవార్త):** మండలపరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన గడ్డం వెంకటేష్ అనారోగ్యం కారణంగా మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలు ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, సర్పంచ్ గాయత్రి బాల్‌నర్సయ్యలతో కలిసి మృతుని కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి టిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. వీరితో పాటు గజ్వేల్ ఏఎంసి డైరెక్టర్ పత్తి బాబు, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మహేష్, ఉపసర్పంచ్ ఆంజనేయులు, గ్రామ కో-ఆప్షన్ సభ్యుడు బాలరాజు ఉన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

**జగదేవ్‌పూర్, నవంబరు 25 (ప్రభాతవార్త):** చదువులో పోటీతత్వం పెంపొందించేందుకు నగదు ప్రోత్సాహం, పాఠ్య సామాగ్రి అందించి విద్యార్థుల్లో ఉత్సాహం నింపిన వ్యక్తి దివంగత ఉపాధ్యాయులు బాల్‌రెడ్డి అని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రాచర్ల నరేష్, ఎంపి టిసిల ఫోరం మండల అధ్యక్షులు కావ్యదర్గయ్య అన్నారు. శుక్రవారం చట్లపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దివంగత ఉపాధ్యాయులు బాల్‌రెడ్డి జ్ఞాపకార్థంగా కుమారుడు జగన్ మోహన్‌రెడ్డి నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్‌రెడ్డి సార్ భావితరాల భవిష్యత్తు కోసం పాఠాలు చెప్పి బాటలు వేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తండ్రి పేరుతో సొంత గ్రామంలో సేవలు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాహిత ఫౌండేషన్ చైర్మన్ మామిడి మోహన్ రెడ్డి, బాపురెడ్డి, జనార్ధన్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్జల్ హుస్సేన్, చంద్రం, ఉపాధ్యాయులు చంద్రమౌళి, అశోక్, ఉపసర్పంచ్ ఆజాం, కొండపోచమ్మ మాజీ చైర్మన్ హన్మంతరెడ్డి, యూత్ నాయకులు బాలకృష్ణారెడ్డి, ఖదీర్, నర్సింలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై ఒత్తిడి సమంజసం కాదు

### పిఆర్‌టియు మండల అధ్యక్షుడు ఊడెం వేమారెడ్డి

**గజ్వేల్, నవంబరు 25 (ప్రభాతవార్త):** విద్యా ప్రమాణాలు పెంచేందుకు చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమం బాగున్నప్పటికీ ఉపాధ్యాయుల కొరతతో ఉన్న వారిపైనే పనిభారం పెరిగి ఒత్తిడికి గురవుతున్నారని గజ్వేల్ మండల పిఆర్‌టియు అధ్యక్షుడు ఊడెం వేమారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ముగ్గురు ఉపాధ్యాయులతోనే కొనసాగుతుందని, ఉపాధ్యాయుల కొరతవల్ల కొంత మంది ఉపాధ్యాయులను హైస్కూల్‌కు డిప్యూటేషన్ వేశారని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా పాఠ్య ప్రణాళికను రూపొందించడం, బోధనోపకారణాలు తయారు చేసుకోవడం కష్టంగా మారిందన్నారు. అలాగే అధికారులకు నివేదికలు పంపడంతో పాటు ఆన్‌లైన్‌లో వివరాల నమోదు తదితర పనులతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు.

## మిత్రుడి కుటుంబానికి చేయూత

**బెజ్జంకి, నవంబర్ 25, ప్రభాతవార్త:** మిత్రుడు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడని తెలిసి తోటి మిత్రులు అర్ధిక సహాయం అందించి తమ స్నేహబందాన్ని శు క్రవారం చాటుకున్నారు. మండల పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన గూడెల్లి హరీష్ ఇటీవల అనారోగ్యం కారణంగా మంచానికే పరిమితమవ్వగా మిత్రుని పరిస్థితి తెలుసుక్ను బేగంపేట ప్రభుత్వ పాఠశాల 2008-2009 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు రూ. 31000 అర్థిక సహాయం అందజేశారు. తోటి మిత్రునికి అండగా నిలిచి సహాయం అందించిన మిత్రులను పలువురు ప్రశంసించారు.

## గొర్రె కాపారుల సంక్షేమానికి పాటుపడదాం

### గొర్రె కాపరుల సహకార సంఘం ఉమ్మడి జిల్లా చైర్మన్ శ్రీహరి యాదవ్



శ్రీహరి యాదవ్‌ను సన్మానిస్తున్న అధికారులు

**సిద్దిపేట రూరల్, నవంబర్ 25, ప్రభాతవార్త :** అందరం సమన్వయంతో పనిచేస్తూ గొర్రె కాపరులకు ప్రభుత్వ పథకాలను అర్హులకు అందేలా చూద్దామని ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రె కాపారుల సహకార సంఘం చైర్మన్ పోచబోయిన శ్రీహరి యాదవ్ అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా పశుసంవర్ధశాఖ కార్యాలయంలో జిల్లా పశువైద్యాధికారి జగత్ కుమార్‌రెడ్డి, సిద్దిపేట డివిజన్ ఎడి రవికుమార్ అధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రె కాపారుల సహకార సంఘం చైర్మన్‌గా రెండోసారి నియామకమైన సందర్భంగా పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా శ్రీహరియాదవ్ మాట్లాడుతూ పశు సంపద వృద్ధికి కృషిచేద్దామన్నారు. టిఆర్ఎస్ సర్కారు గొర్రె కాపారుల సంక్షేమానికి గతంలో ఎన్నుడూ లేని విధంగా అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గొర్రె కాపారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జేడీ జగత్‌కుమార్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు మాదాసు వేణు, ఇ.శ్రీకాంత్‌రెడ్డి, బి.విజయ్‌భార్గవ్, జె.శ్రీనివాస్, పి.విజయసారథి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

### గంగాపూర్ సొసైటీ చైర్మన్ ములకల కనకరాజు

**చిన్నకోడూరు, నవంబర్ 25, ప్రభాతవార్త:** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని గంగాపూర్ సొసైటీ చైర్మన్ ములకల కనకరాజు అన్నారు. మండల పరిధిలోని రామునిపట్ల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీఓ చంద్రమోహన్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకుని ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ధాన్యాన్ని అరబెట్టి తీసుకరావాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్, గంగాపూర్ సొసైటీ సీఈఓ శ్రీకాంత్, సిబ్బంది మల్లేశం, టిఆర్ఎస్ నాయకులు పంతం వెంకట్రాజమ్ తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

**కంది, నవంబరు 25, ప్రభాతవార్త:** రోడ్డు దాటుతున్న వృద్ధుడిని కారు ఢీకొనడంతో అక్కడికి అక్కడే మృతి చెందిన సంఘటన శుక్రవారం ఉదయం పోతిరెడ్డిపల్లిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... శుక్రవారం ఉదయం 9.40 గంటల ప్రాంతంలో పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఫకీర్ యూసూబ్ (60) జాతీయ రహదారిపై సైకిల్‌పై మెగా ట్రేడర్స్ దుకాణం వైపు రోడ్డు దాటుతుండగా జహీరాబాద్ నుంచి హైద్రాబాద్ వైపు వెళుతున్న బొల్లేరో (కెఎ28 జడ్0535) ఢీకొంది. ప్రమాదంలో ఫకీర్ అక్కడికి అక్కడే మృత్యువాత పడ్డాడు. మృతుని కుమారుడు షేఖ్ అపీజ్ షరీప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

## నేడు ఆర్కిటెక్చర్‌లో అవకాశాలపై వెబినార్

**పటాన్‌చెరువు, నవంబరు 25, ప్రభాతవార్త:** ఈ నెల26న ఆర్కిటెక్చర్‌లో అత్యుత్తమ అవకాశాలు అంశంపై గీతం స్కూల్ ఆఫ్ అర్కిటెక్చర్ హైద్రాబాద్-విశాఖపట్టణంలు సంయుక్తంగా వెబినార్‌ను నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ ప్రొఫెసర్ సునీల్ కుమార్ ఒక ప్రకటనలో వెల్లడించారు. 26న మధ్యాహ్నం 12 గంటల నుంచి 1.30 గంటల మధ్య వెబినార్ ప్రారంభం అవుతుందన్నారు. జహీహదీద్ ఆర్కిటెక్ట్స్ కు చెందిన ప్రముఖ ఆర్కిటెక్ట్ గణేష్ నిమ్మల వెబినార్‌కు ముఖ్య అతిథిగా పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. వెబినార్‌లో పాల్గొనే ఆసక్తి గల వారు అసోసియేట్ ప్రొఫెసర్ కనక ఎన్ రావు (9866619639)ను సంప్రదించాలని వివరించారు.

## సత్యనారాయణకు సన్మానం



సత్యనారాయణను సన్మానిస్తున్న మహేందర్

**సదాశివపేట, నవంబర్ 25, ప్రభాతవార్త:** సంగారెడ్డి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నూతన కో కన్వీనర్‌గా చాకలి సత్యనారాయణను శుక్రవారం జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, సంగారెడ్డి నియోజక వర్గంలో బిజెపి జెండా ఎగురవేసేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత్‌రెడ్డి, నియోజకవర్గ మాజీ కన్వీనర్ నర్సా రెడ్డి, శివరాజ్‌పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో రోడ్డుకు ఎస్ఐ మరమ్మతులు



రోడ్డుకు మరమ్మతులు చేయిస్తున్న ఎస్ఐ విజయరావు

**నాగల్‌గిద్ద, నవంబరు 25, ప్రభాతవార్త:** ప్రయాణీకుల ప్రయాణానికి సంకటంగా మారిన రోడ్డుకు ఎస్ఐ తన సొంద నిధులతో మరమ్మత్తు పనులు చేయించిన సంఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండల కేంద్రానికి కూతవేటు దూరంలో గల పూసలపాడు గ్రామం నుంచి మండల కేంద్రమైన నాగల్‌గిద్ద గ్రామం వరక గల రోడ్డు పూర్తిగా పాడ యిపోయింది. రోడ్డుపై వాహనాలు నడిచే స్థితిలేకపోవడంతో వాహన చోదకులు అనునిత్యం అవస్థలు పడాల్సిన దుస్థితి దాపురించింది. ప్రయాణీకులు పడుతున్న పాట్లను పసిగట్టిన నాగల్‌గిద్ద ఎస్ఐ విజయ్ రావు తన సొంత నిధులు వచ్చించి రోడ్డుకు మరమ్మత్తులు చేయించారు. రోడ్డు మరమ్మత్తులకు చేయుత అందించిన ఎస్ఐని మండల నాయకులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలుపుతున్నారు.

### నూతన చైర్మన్ల ఎన్నికకు నోటిఫికేషన్ జారీ

**ఝరాసంగం, కంగ్టి, నవంబరు 25, ప్రభాతవార్త:** మండలంలోని కొల్లూర్ గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల కోసం నోటిఫికేషన్ జారీ అయినట్లు ఆలయ ఇఒ శివరుద్రప్ప శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయ ధర్మకర్తల కోసం ఆసక్తి గల భక్తులు నేటి నుంచి 20 రోజుల లోపు దేవాదాయ శాఖ కార్యాలయంలో ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

### కంగ్టిలో..

**కంగ్టి, నవంబర్ 25, ప్రభాతవార్త:** కంగ్టి మండల పరిధిలోని శ్రీ సిద్దేశ్వర ఆలయానికి నూతన చైర్మన్ నిర్మూంచుకునుటకు తెలంగాణ దేవాదయశాఖ వారు నోటిఫికేషన్ విడుదల చేశారని ఆలయ ఈఓ రుద్రప్ప శుక్రవారం నాడొక ప్రకటనలో విడుదల చేశారు. పాలక కమిటీ నియమించుటకు గడువు 20 రోజుల పాటు జరుగుతుందని, ఆసక్తిగలవారు సంగారెడ్డి దేవాదయశాఖ కార్యాలయం నందు దరఖాస్తులు సమర్పించాలని ఆయన తెలిపారు. దీనిపై ఏలాంటి సూచనలు, సలహాలు కావాలంటే ఈఓ రుద్రప్పను సంప్రదించాలన్నారు.

## ఈ నెల 26 నుండి ఓటరు నమోదు కార్యక్రమం

### అల్లాదుర్గం తహసిల్దార్ తులసీరామ్

**అల్లాదుర్గం, నవంబర్ 25, ప్రభాతవార్త:** ఈ నెల 26 తేదీనుండి డిసెంబర్ 4 వరకు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అల్లాదుర్గం తాహిసల్దార్ తులసీరామ్ తెలిపారు. ఓటరు జాబిత, ప్రత్యేక సవరణ 2023లో భాగంగా ఈనెల 26, 27 తిరిగి, డిసెంబర్ 3, 4 తేదీలలో నిర్వహించే ప్రత్యేక క్యాంపెన్‌లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువత ఓటరుగా పేరును నమోదుచేసుకోవాలని ఆయన సూచించారు. 18 సంవత్సరాలు నిండిన యువతను గుర్తించి ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు చేయాలని, ఇందుకుగాను బిఎల్వోలు ఇంటింటికి తిరిగి 18 సంవత్సరాలు నిండిన వారికి గుర్తించాలని అన్నారు. అదే విధంగా అంగవైకల్యం ఉన్న ఓటర్లను గుర్తించి సదరం డేటా ద్వారా వారిని ఓటరు జాబితాలో నమోదు చేయాలని అన్నారు. ఓటరు జాబితాలో ప్రముఖులపేర్లు తప్పకుండా చూసుకోవాలని ఒకవేళా వారిపేర్లు నమోదు చేయించుకోవాలని ఆయన తెలిపారు. 18 ఏళ్ళు నిండిన యువత ఓటరుగా నమోదుచేసుకునేలా ప్రోత్సహించాలని ఆయన తెలిపారు.

### పెరిగిన ట్యాక్సులపై విశ్లేసించాలి

**శంకర్‌పల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త :** శంకర్‌పల్లి మున్సిపాలిటీ జారీచేసిన ఇంటి ట్యాక్స్‌లు ప్రజలకు గుదిబండగా మారాయని, వెంటనే తగు చర్యలు తీసుకోవాలని రామంతాపురం గ్రామస్థులు తెలిపారు. ట్యాక్స్‌లు పెరగడానికి గల కారణాలను విశ్లేసించి ప్రజలకు న్యాయం చేయాలని గ్రామస్థులు మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు.

### అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా శిక్షణ

ఎన్‌టీటీఎఫ్ అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా సర్టిపికేషన్ అందించడంతోపాటు ఇప్పటివరకు 60వేల మందికిపైగా యువ తకు విజయవంతంగా శిక్షణ అందించి అంతర్జాతీయ పలు సంస్థలో నియామకాలు చేపట్టింది. 58వ వార్షిక స్నాతకోత్సవం నిర్వహించి డిప్లమో,పోస్ట్ డిప్లమో పోస్టు గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లను పూర్తి చేసిన 2262 మంది విద్యార్థులకు పట్టాలను అందజే శారు. దీనిలో గత ఆరు దశాబ్దాలలో ఎన్‌టీటీ ఎఫ్ విద్యార్థులు సాధించిన విజయగాథలను పొందుపరిచారు. ఈ సందర్భంగా వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చాన్సలర్ డాక్టర్ విశ్వ నాథన్ మాట్లాడుతూ దాదాపు 3వేల మందికి ఎన్‌టిటిఎఫ్ పూర్వ విద్యార్థులు ఆస్ట్రేలియాలో పనిచేస్తున్నారని ఇది అత్యు న్నత నాణ్యత కలిగిన శిక్షణను భారతీయ యువతకు 1959 నుంచి దశిబ్దాలు అందించడానికి సూచిస్తుందన్నారు.

# టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టింది ఏమిలేదు

## మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ

**అల్లాదుర్గం, నవంబర్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తొమ్మిది సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం దాచుకోవడం, దోచుకోవడం, భూకబ్జాలు చేయడం తప్ప.. ప్రజలకు ఒరగబెట్టింది ఏమిలేదని మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజ నర్సింహ విమర్శించారు. శుక్రవారం నాడు అల్లాదుర్గం మండలం ముస్లాపూర్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గతంలో రాజకీయపార్టీలు అంటే విలువలతో కూడిన మాట ఇచ్చి సేవ దృక్పధంతో నిలబెట్టుకునేవారని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. 2009లో వైఎస్ఆర్ హాయంలో రైతులకు లక్షరూపాయాల రుణమాఫీ మాట ఇచ్చి రుణమాఫీ ఒకే విడలతో చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల రాగానే ప్రజలను మభ్యపెట్టి తాగుబోతులను చేసి, ఓట్లను డబ్బుల రూపంలో కొనుక్కోవడం అనావాయితికి టిఆర్ఎస్ ప్రభుత్వం లేవనెత్తిందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో జరిగిన మూడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం డబ్బులతోనే ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిందని ఆయన విమర్శించారు. తెలంగాణలోని ప్రజలు చైతన్యవంతులై దగ, మోసకారి అయిన సీఎం కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు ప్రతి పౌరుడు ముందుకు రావాలని రాజనర్సింహ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో భూకబ్జాలు, బెల్టు షాపులు ఎటుచూసిన రాజ్యమేలుతున్నాయని ఆయన ఆవేధనవ్యక్తం చేశారు. రైతులకు పంటనష్ట పరిహారం లేకుండా రైతులకు రైతుభీమా, రైతుబంధు అనే పథకాలపేరుతో మోసం చేస్తున్నారని ఆయన ఎద్దెవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వహాయంలో రైతు పండించిన ప్రతి పంటకు భీమా సౌకర్యం, సబ్సిడీలాంటివి ఉండేవని తెలిపారు. రైతు మరణిస్తే రైతుభీమా ఇస్తున్నామని గొప్పలు చేప్పుకోవడమే కాదు... రైతు పండించిన పంటకు నష్టపరిహారం అందివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎక్కడ చూసిన గ్రామాల్లో సైతం బెల్టు షాపులు వేల, కోట్ల ఆదాయంతో ప్రభుత్వం నడిపిస్తుందని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం దోచుకోవడం, దాచుకోవడం తప్ప చేసిన అభివృద్ధి ఏమిలేదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో ఐదు వేల కోట్ల రూపాయలు అప్పుచేశారని, అభివృద్ధి ఏమిచేశారని.. ఆయన ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హాయంలో తాను విద్యశాఖ మంత్రిగా ఉండగా, ఉమ్మడి రాష్ట్రంలో మెగా డిఎస్సీ వేసి 58 వేల ఉద్యోగాల నోటిఫికేషన్లు వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన పేర్కొన్నారు. ఒక పేదవాడికి కావాలి, కార్పోరేట్ ఆసుపత్రి, జేబులోనుండి రూపాయి ఖర్చులేకుండా వైద్య సౌకర్యం అందించాలన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు ఆసుపత్రిలు రాజ్యమేలుతున్నాయని, నిరుపేదలకు సరైన వైద్యం అందడంలేదని ఆయన అన్నారు. వైఎస్ హాయంలో ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతిపేదవాడికి ఉచిత వైద్య సౌకర్యం అందేదని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రంలోని వేలకోట్ల రూపాయలతో మిగులు బడ్జేట్‌ను కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో ఖర్చుపెట్టి, అప్పుల తెలంగాణగా మిగిల్చారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు కిషన్, టేక్మాల్ జెడ్పిటీసీ సరోజమల్లేశం, టేక్మాల్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నిమ్మరమేష్, టేక్మాల్ వైస్ ఎంపీపీ మంజుల, రేగోడ్ జెడ్పిటీసీ మన్నె యాదగిరి, రేగోడ్-అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, శేషారెడ్డి, అందోల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేశం, టేక్మాల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు మజార్, దన్నరం మాజీ సర్పంచ్ సత్యనారాయణ పాల్గొన్నారు.



విస్తృతస్థాయి కాంగ్రెస్ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ




సమావేశంలో మాట్లాడుతున్న బ్యాంకు చీఫ్ మేనేజర్ సంధ్యారాణి

## పది రూపాయాల నాణేల వినియోగంపై అవగాహన సదస్సు

**సంగారెడ్డి మున్సిపాలిటి నవంబరు 25,ప్రభాతవార్త:** పదిరూపాయాల నాణేల వినియోగంపై సంగారెడ్డిలోని ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్‌లో శుక్రవారం బ్యాంకు ఆవరణలో స్థానిక వ్యాపార సంఘాల ప్రతినిధులు, ఆటోయూనియన్ నాయకులు, ఆర్టీసి అధికారులు, వినియోగదారులతో అవగాహన కార్యాక్రమాన్ని నిర్వహించారు. కార్యాక్రమంలో పాల్గొన్న ఎస్‌బిఐ బ్యాంకు సంగారెడ్డి చీఫ్ మేనేజర్ సంధ్యారాణి మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం రిజర్వుబ్యాంకు 14రకాల నాణాలను ముద్రించిందని అన్నారు. కొన్ని ప్రాంతాలలో అపోహల కారాణంగా, పదిరుపాయల నాణాలు తీసుకోవడానికి, ఇవ్వడానికి ప్రజలు ముందుకు రావడంలేదని అన్నారు. సంగారెడ్డి పరిసర ప్రాంతాల ప్రజలకు పదిరుపాల నాణాల వినియోగంపై అవగాన కల్పించడంతో పాటు,దీనిపై విస్తృత ప్రచారం నిర్వహించనున్నట్లు సంధ్యారాణి తెలిపారు. ప్రజల ఉపయోగం కోరకు ముద్రించిన నాణాలు మినియోగిం చకపోవడంతో, వాటి నిల్వలు పేరుకు పోతున్నాయని అన్నారు. నోటు నీటిలో పడితే, ఇబ్బంది అవుతుందని, ఆదే నాణెం అయితే ఏన్నిసార్లు అయినా నీటితో శుభ్రం చేయవచ్చునని ఉదహరించారు. పదిరుపాయా నాణెం వినయోగంపై విద్యావంతులు, వ్యాపారస్థులు ప్రజలకు ఆవగాహన కల్పించాల్సి అవసరం ఉందని చీఫ్ మేనేజర్ సంధ్యారాణి అన్నారు. సమావేశంలో క్యాష్ ఆఫీసర్ ముంజు ల, ఆటోయూనియన్ నాయకులు తాహర్‌అలీ, వర్తక సంఘం కార్యాదర్శి మదన్‌మోహన్, ఆర్టీసి అధికారి సత్యయ్య,వినియోగదారులు, తదితరులు పాల్గోన్నారు. ఈసందర్భంగా సమావేశానికి హజరైన పలువురు నోట్లు ఇచ్చి, పదిరుపాయాల నాణాలను తీసుకున్నారు.

## ప్రజలకు ఆహ్లాదమైన వాతావరణం అందించడమే లక్ష్యం

### భారతీనగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి



పార్కు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి

**సంగారెడ్డి, నవంబర్ 25, ప్రభాతవార్త:** భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజి కాలనీ ఎఫ్ పార్కులో పునరుద్ధరణ పనులను భారతీనగర్ కార్పొరేటర్ వి సింధు ఆదర్శ్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సింధు మాట్లాడుతూ పార్కు మరమ్మతు చేపట్టాలని ప్రజలు కోరడంతో తన సొంత నిధులతో మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించడమే లక్ష్యమని చెప్పారు. పిల్లల కోసం ప్లే ఎక్విప్మెంట్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళ అధ్యక్షురాలు జ్యోతి, వార్డు మెంబర్ తిలావత్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్, ఎంఐజి మహిళ అధ్యక్షురాలు నాగమణి, సెక్రెటరీ కుమార్, కాలనీ అధ్యక్షులు బాలయ్య, డైరెక్టర్లు సుబ్బారావు, కరుణాకర్, మాజీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ తారసింగ్, చిన్న, రాకేష్‌రెడ్డి, సంధ్య, అనిత, స్వర్ణలత, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్పసన్నిధాన భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ అభిశెట్టి రాజశేఖర్

## దోమడుగు అయ్యప్ప సన్నిధానం నిర్మాణం

**గుమ్మడిదల, నవంబర్ 25, ప్రభాతవార్త:** దోమడుగు గ్రామపంచాయతీ పరిధిలో అయ్యప్పసన్నిధాన భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి జివిఆర్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా మాట్లాడి పదిహేను లక్షల రూపాయలతో భవన నిర్మాణం చేపడటం జరిగిందని దోమడుగు సర్పంచ్ అభిశెట్టి రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ అభిషెట్టి రాజశేఖర్ మాట్లాడుతూ దేవాదాయాలపై ఉన్న మక్కువతో దేవాలయాల అభివృద్ధి, శిథిల వ్యవస్థలో ఉన్న నూతన నిర్మాణం కోసం పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తనవంతు ఆర్థిక సహాయం చేస్తూ ఆదుకుంటున్నారని అన్నారు. ఆంజనేయులు గౌడ్, ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్, కృష్ణరెడ్డి, ఎంపీపీ సద్ది ప్రవీణవిజయభాస్కర్‌రెడ్డి, జెడ్పిటీసీ కుమార్ గౌడ్, బొంతపల్లి సర్పంచ్ ఆలేటి నవీన, ఎంపీటీసీ సురభి నరేందర్‌రెడ్డి, చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, నక్క వెంకటేష్ గౌడ్, సిద్ది విజయభాస్కర్‌రెడ్డి, ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు హుస్సేన్, వీరభ్రస్వామి దేవాలయ మాజీ చైర్మన్ గటాటి భద్రప్ప, పొన్నబోయిన వేణు, గణేష్, సురభివినోద్, గ్యారాల మల్లేష్, గటాడి లత రమేష్, సరెడ్డిగారి పద్మ బిక్షపతిరెడ్డి, మద్దుల బాల్‌రెడ్డి, నంద్యాల విష్ణువర్ధన్‌రెడ్డి, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

**గుమ్మడిదల, నవంబర్ 25, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం పారిశ్రామిక గ్రామమైన బొంతపల్లి గ్రామపుర వీధిలో వేసిన రోడ్లను పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మండల ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ బొంతపల్లి గ్రామపంచాయతీ పరిధిలో హెటిరో సిఎస్ఆర్ నిధులు 60 లక్షలు గ్రామపంచాయతీ నిధులు రెండు కోట్ల 28 లక్షలు మొత్తం రెండు కోట్ల 88 లక్షలతో గ్రామంలోని అన్ని వీధుల్లో సిసి రోడ్లు పూర్తయినాయని, ఎక్కడైనా మిగిలపోయినట్లయితే త్వరలో సిఎస్ఆర్ నిధులతో పూర్తిచేస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పిటీసీ కుమార్ గౌడ్, బొంతపల్లి సర్పంచ్ ఆలేటి నవీన, ఎంపీటీసీ సురభి నాగేంద్ర గౌడ్, ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, టిఆర్ఎస్ సీనియన్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు మూడు చింతల నరేందర్‌రెడ్డి, చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, నక్క వెంకటేష్ గౌడ్, సిద్ది విజయభాస్కర్‌రెడ్డి, ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు హుస్సేన్, వీరభ్రస్వామి దేవాలయ మాజీ చైర్మన్ గటాటి భద్రప్ప పాల్గొన్నారు.

## క్రెడిట్‌కార్డు బ్యాంకర్ల వేధింపులకు వ్యక్తి ఆత్మహత్య

**సంగారెడ్డి, నవంబర్ 25, ప్రభాతవార్త:** క్రెడిట్‌కార్డు బ్యాంకర్ల వేధింపులకు భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రామచంద్రాపురం పోలీసులు తెలిపిన వివరాల మేరకు రామచంద్రాపురం పట్టణం ఎస్ఎన్‌కాలనీలో క్రెడిట్ కార్డు బ్యాంక్ వారి వేధింపులు తాలలేక మేతరి రామారావు (33), ఆత్మహత్య చేసుకున్నాడు. వోల్వా బైక్ రైటర్‌గా పనిచేసుకుంటూ జీవనం గడుపుతున్నాడు. క్రెడిట్‌కార్డు తనకు అవసరం లేదన్న కార్డు ఇవ్వడంతో బ్యాంక్ నిబంధనలు తెలిసి, తెలియకపోవడంతో చేసిన అప్పు తీర్చడం కోసం బంగారం అమ్మి తీసుకున్న డబ్బుతో పాటు వడ్డీ కట్టిన ఇంకా డబ్బులు చెల్లించాలని బ్యాంకర్లు వేదించడంతో ఏమి చేయలేని పరిస్థితుల్లో ఇంట్లో ఎవరూ లేని సమయంలో బ్యాంకర్ల వేధింపులు నమోదు చేస్తూ, వారి ఫోన్ నెంబర్‌లను నమోదుచేసి సూసూడ్ నోట్ వ్రాసి ఆత్మహత్య చేసుకున్నాడు. ఘటన స్థలంలో ఉన్న సూసైడ్ లెటర్ ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టి, మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు.

## రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం.. లబ్దిదారులకు అందని షాదిముభారక్, కళ్యాణలక్ష్మి చెక్కులు

**సంగారెడ్డి మున్సిపాలిటి నవంబరు 25,ప్రభాతవార్త:** అధికారుల నిర్లక్ష్యం కారాణంగా షాదిముభారక్, కళ్యాణలక్ష్మి చెక్కులు లబ్దిదారులకు సకాలంలో అంద కుండపోయాయి. నాయకులతో సమావేశాలు నిర్వహించి పంపిణి కార్యక్రమం చేపట్టినా, చెక్కులు మాత్రం లబ్దిదారులకు అందని ద్రాక్షలాగనే మిగిలాయి. మెక్కు లు జారీ అయి నెలలు గడిచినా, చెక్కలను లబ్దిదారులకు పంపిణి చేయకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో, వాటిపైన ఉన్న నిర్ణీత గడువు ముగియడంతో అవి చెల్లకుండా పోయాయని పలువురు లబ్దిదారులు వాపోయారు. సంగారెడ్డి మండల రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల తమకు చెక్కులు సకాలంలో అందకుండా పోయాయని పలువురు లబ్దిదారులు కన్నింటిపర్యంతమవుతూ తెలిపారు. సంగారెడ్డి మండలం పరిధిలోని వివిద గ్రామాలకు చెందిన 52 లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముభారక్ చెక్కల పంపిణి కార్యాక్రమాన్ని గత మంగతశారం సంగారెడ్డి తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేశారు. సమావేశానికి ఆయా గ్రామాలకు చెందిన లబ్దిదారులు హజరయ్యారు. లబ్దిదారులకు మంజూరైన చెక్కుపై ఉన్న గడువు ముగిసి పోయింది. అలాసమావేశానికి వచ్చిన లబ్దిదారులు కొందరు చెక్కలు తీసుకోకుండానే ఇంటికి తిరుగుముఖం పట్టారు.చేసేదిలేక రెవెన్యూ అధికారులు గడువు ముగిసిని చెక్కలను తిరిగి బ్యాంకులకు పంపించారు. ప్రభుత్వం చెక్కులు పంపిణి చేసి, నెలల గడిచినా, వాటిని పంపిణి చేయకుండా రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తమకు రావలసిన డబ్బులు సకాలంలో రాకుండా పోయాయని పలువురు లబ్దిదారులు వాపోయారు.చెక్కుల పంపిణి పేరుతో సమావేశానికి పిలిపించి, ఉత్తచేతులతో పంపించారని పలువురు లబ్దిదారులు ఆరోపించారు. మొదటి విడత, రెండవ విడతలుగా మంజూరైన వాటిలో 72 చెక్కులు గడువు దాటిపోయవడంతో వాటిని, అధికారులు తిరిగి బ్యాంకులకు పంపించారు. 72చెక్కులు బ్యాంకుకు రాగా, 40 చెక్కులను సవరించి ఆర్డీఓ కార్యాలయానికి పంపించామని, మిగిలిన వాటిని సోమవారి నికల్లా పంపిస్తామని బ్యాంకు అధికారులు తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం లబ్దిదారుల పాలిట శాతంగా మారిందని పలువురు లబ్దిదారులు ఆరోపిస్తున్నారు. ఈవిషయమై సంగరెడ్డి తహసిల్దర్ విజయ్‌కుమార్‌ను వివిరణ కోరగా చెక్కులు కొన్ని ల్యాప్స్ అయినా మాటావాస్తమేనని అన్నారు. వాటిని లబ్దిదారులకు రెండురోజుల్లో పంపిణి చేస్తామని అన్నారు. పంపిణి కార్యాక్రమం రోజున 20 మందికి చుక్కులు ఇచ్చామని అన్నారు. ఎన్నికల విధులు, ఇతర కార్యాక్రమాల కారణంగా పంపిణిలో అలస్యం జరిగిందని తహసిల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు.



సైకిల్ మోటారు ఢీకొన్న లారీ దృశ్యం

## బైక్‌ను ఢీకొన్న లారీ

### -తప్పిన ప్రాణ నష్టం

**కంది, నవంబరు 25, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కంది చౌరస్తాలో సైకిల్ మోటారును లారీ ఢీకొన్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. సైకిల్ మోటారును లారీ ఢీకొనగా వాహన చోదుకుడు ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నాడు. సైకిల్ మోటారును లారీ ఢీకొన్న దృశ్యాన్ని చూసిన ప్రజలు భయానికి గురవుతున్నారు. ప్రమాదం నుంచి వాహన చోదుకులు ప్రాణాలతో బయటపడ్డట్లు తెలుసుకున్న ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## 27న టిడబ్ల్యూజేఎఫ్ మహాసభను విజయవంతం చేయాలి

### -మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**పటాన్‌చెరువు, నవంబరు 25, ప్రభాతవార్త:** ఈ నెల 27న హైద్రాబాద్‌లోని బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసి కళాభవన్‌లో నిర్వహించే టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ద్వితీయ మహాసభలను విజయం వంతం చేయతూలని టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు బాదిని శ్రీనివాస్ గౌడ్, కొత్తకొండ సత్యంలు పిలుపునిచ్చారు. శుక్రవారం మహాసభలకు సంబంధించిన కర పత్రాన్ని పటాన్ చెరువు బ్లాక్ ఆఫీస్‌లో జాతీయ సభ్యులు ఏడుదొడ్ల సుదర్శన్‌రెడ్డి, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సురేందర్‌లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్, సత్యంలు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం పాటు పడుతున్న జర్నలిస్టులు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారన్నా రు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కలసి కట్టుగా ముందుకు సాగాల్సి న అవసరం ఉందన్నారు. మహాసభలకు జర్నలిస్టులు పెద్ద సంఖ్య లో చేరుకోవాలని వారు వినతి చేశారు. కార్యక్రమంలో పటాన్‌చెరువు నియోజకవర్గంలోని టిడబ్ల్యూజెఫ్ డివిజన్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికుడికి వేతనం ఇప్పించిన కేజేఆర్

**సంగారెడ్డి, నవంబరు 25, ప్రభాతవార్త:** పరిశ్రమలో పని చేసిన కార్మికుడికి యాజమాన్యం వేతనం చెల్లించకపోవడంతో భారతీయ జనతా పార్టీ నాయకులు, సంఘ సేవకులు కేజేఆర్ ఆనంద కృష్ణారెడ్డి స్పందించి కార్మికుడికి వేతనం అందచేలా చొరవ తీసుకున్నారు. బొల్లారంలోని ఓ పరిశ్రమలో బబ్లూ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కర్మాగార యాజమాన్యం బబ్లూకు నెల రోజుల వేతనం చెల్లించకుండా ఎగగొట్టేందుకు కుట్ర పన్నగా కార్మికుడు బబ్లు విషయాన్ని ఆనంద కృష్ణారెడ్డి దృష్టికి తీసుకుపోగా స్పందించిన ఆనంద కృష్ణారెడ్డి శుక్రవారం కర్మాగార యాజమాన్యంతో చర్చించి బబ్లూకు వేతనం అందేలా చొరవ తీసుకున్నారు. వేతనం అందుకున్న కార్మికుడు బబ్లూ బిజెపి నేతకు కృతజ్ఞతలు తెలిపారు.

## వాగులో పడి వ్యక్తి మృతి

**ఝరాసంగం, నవంబరు 25, ప్రభాతవార్త:** ప్రమాదావశాస్తులో వాగులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కుప్పానగర్‌లో చోటు చేసుకుంది. ఎస్ఐ కె రాజేందర్‌రెడ్డి కథనం ప్రకారం ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. కక్కరవాడ గ్రామానికి చెందిన యేసు (40) శుక్రవారం ఉదయం బిడెకన్నె గ్రామ శివారులో గల వాగులో పడి మృతి చెందాడన్నారు. మృతుడు వినియోగించిన టివిఎస్ ఎక్సెల్ వాహనం మృతదేహం పక్కలో లేకపోవడంతో మృతుడి భార్య మేతరి నర్సమ్మ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## వ్యాయామ ఉపాధ్యాయుడికి సన్మానం



వ్యాయామ ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న దృశ్యం

**చౌటకూరు, నవంబరు 25, ప్రభాతవార్త:** మండలంలోని బస్తాపూర్ మోడల్ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న రాజును శుక్రవారం ఘనంగా సన్మానించారు. శుక్రవారం వ్యాయామ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు తమకు ఆటలు ఆడిస్తున్న ఉపాధ్యాయులు రాజును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి ఖెబ్సిలా, ఉపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్, అశోక్, నాగరాజు, రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమలు పరుస్తున్న పథకాలపైన సమీక్ష

**సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 25, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా పర్యటన నిమిత్తము తుర్క నరసింహ మెంబర్, డెవలప్ మెంట్, వెల్ఫేర్ బోర్డు డి-నోటిపై న్యూమడిక్, సేమీ న్యూమడిక్ కులాలు, మినిస్ట్రరీ ఆఫ్ సోషల్ జస్టీస్, భారత ప్రభుత్వము న్యూఢిల్లీ, సంగారెడ్డి జిల్లా పర్యటన నిమిత్తము శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో స్థానిక ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గోపిరెడ్డివీరారెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని కోనసాగించారు. ఈ కార్యక్రమంలో సంచార జాతుల కులాలకు, అణగారిణ వర్గాలకు సంభందించి తుర్క నరసింహ సమగ్రముగా చర్చించడము జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలనచేసి మహనీయులకు అంబేద్కర్, జ్యోతిభాపూలే, వివేకానంద, భరతమాతలకు పుష్పలతో నివాళులు అర్పించారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఎస్, కార్పొరేషన్, డిఆర్, డినే, హౌజింగ్, ద్వారా అమలు పరుచున్న పథకాలపైన సమీక్ష సమావేశము నిర్వహించము జరిగింది. తర్వాత విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతి సబ్జెక్టుకు (6) మంది టీచర్లతో మొత్తము (60) ఉపాధ్యాయులతో సమగ్రముగా సబ్జెక్టుల వారిగా వారితో చర్చిచండం జరిగింది. ఫిజిక్స్, తెలుగు, సైన్స్, మ్యథ్స్, సోషల్, ఉపాధ్యాయులతో చర్చ గోష్టి ద్వారా సమాదానములు రాబట్టడము జరిగింది. అతను కూడా ప్రతి అంశముపైన సమంగ్రముగా వివరించడం జరిగింది. చరిత్ర, మ్యథ్స్ మీద సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, సహాయ సంచాలకులు, జిల్లా షెడ్యూల్డ్‌కులాల అభివృద్ధి అధికారి (ఎఫ్ఎసి), ఎ జగదీశ్ లు పాల్గొన్నారు. బిసి, ఎస్సీ అభివృద్ధి శాఖలో అమలు అవుతున్న పథకాల మీద సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఉషా విశ్వనాథ్, జిల్లా విద్యాధికారి రాజేశ్, జిల్లా షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి అధికారి ఫిరంగి, సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం నగేష్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టరత్ బాబురావు, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ గాయత్రీదేవి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, శ్రీదర్ రావు, జిల్లా ఫారెస్ట్ అధికారి, అసిస్టెంట్ డైరెక్టర్ మధుకుమార్, మైన్స్ పాల్గొన్నారు.

### త్వరలో క్రిప్టో ప్లాట్‌ఫారమ్‌గా కాయిన్‌స్విచ్ ప్రోప్రారంభం

మల్టీఎక్స్ఛేంజ్ ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్ కాయిన్‌స్విచ్ ప్రోను ప్రారంభిస్తు న్నామని భారతదేశంలోని అతిపెద్ద క్రిప్టో ఇన్వెస్టింగ్ యాప్ కాయిన్‌స్విచ్ ప్రకటించింది. మొట్టమొదటి తరహా కెవైసీ- కాంప్లి యెంట్ ప్లాట్‌ఫారమ్ నుంచి వినియోగదారుల ఒకేలాగిన్‌తో మల్టీ-ఎక్స్ఛేంజ్‌లలో భారతీయ రూపాయలలో క్రిప్టోను ట్రేడింగ్ చేసుకునేందుకు అనుమతిస్తుంది. కాయిన్‌స్విచ్ ప్రోతోకాయి న్‌స్విచ్ భారతీయ వినియోగదారులకు ట్రేడింగ్ అనుభవం మొత్తాన్ని సరికొత్తగా అందిస్తుంది.